



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 19 ఆగస్టు 2025 పేజీలు 15


# కొంత యూరియా సమస్య ఉంది

- యూరియా కోసం రైతులు లైన్లో నిలబడటం కొంత అసంతృప్తినిస్తుంది
- చైనా జర్మనీ ఇరాన్ యుమాన్ వంటి పలు దేశాల నుంచి యూరియా సరఫరా నిలిచిపోయింది
- మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల కంటే తక్కువ సరఫరా జరిగింది
- రాబోయే 45 రోజులపాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)ః వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ సుదీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.... మిగతా 3లో




## ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారపోసి పీడిత జనం కోసం పోరాడి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధీరత్వానికి ప్రతీకగా నిలిచారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న పాపన్నగౌడ్ విగ్రహానికి గౌడ సంఘాలు, యువజన సంఘాల ఆద్వర్యంలో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మిగతా 2లో

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలతో సమన్వయం చేయాలి : కలెక్టర్ మను చౌదరి

... జిల్లా వ్యాప్తంగా 17 చెరువుల్లో వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికలు ... వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు,18) :వినాయక చవితి, గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్లు హెమంత్, అపూర్వ్, అదనపు డీసీపీలు మేడ్చల్ పురుషోత్తం, బాలానగర్ సుదర్శన్, స్పెషల్ బ్రాంచ్ రెహమాన్, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మిగతా 3లో

## కలెక్టరేట్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)ః బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ గార్ల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని , బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో డి ఆర్ ఓ మగ్గి లాల్,ఆర్,డిఓ, వాసుచంద్ర, బిసి వెల్ఫేర్ అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## భావిలో పర్మిషన్ ఏంటి భాయ్...

- కళ్లు మూసుకున్న సి.డి.ఎమ్.ఎ. డైరెక్టర్..
- మణికొండ మున్సిపల్‌లో సిత్రాలు...
- బావి కుంగితే ఏంతమంది ప్రాణాలు గాలిలోకి కలుపుతారో..
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ యంత్రాంగం కనుమరుగు..



మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)ః మణికొండ మున్సిపల్ అల్కాపూరి టౌన్‌షిప్‌లో అది పెద్ద బావి అని స్థానికులకు, మున్సిపల్ అధికారులకు క్లుప్తంగా తెలుసు అయినా బావి స్థలంలో నిర్మాణం కోసం స్థానిక మున్సిపల్ అధికారులకు అర్జి పెట్టుకున్నారు బిల్డర్. వెంటనే నిర్మాణాలకు అనుమతులు మిగతా 2లో





## ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**మొదటిపేజీ తరువాయి...** సామాజిక, రాజకీయ సమానత కోసం కృషిచేసిన వీరుడు, అతిని పోరాటస్ఫూర్తిని భావి తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను అదికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. నిరంకుశ పాలనను ఎండగడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పాల్పడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్ అలీఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు అగ్గనూరి బస్వం, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, రఘు నాయక్, ఇబ్రాహిం, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, గౌడ సంఘం నేతలు కట్టా వెంకటేశ్ గౌడ్, వన్నాడ ప్రకాశ్ గౌడ్, సుదర్శన్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, మహ్మద్ ఇబ్రాహిం, గోవర్ధన్ గౌడ్, శ్రీశైలం గౌడ్, వన్నాడ వెంకటేశ్ గౌడ్, కుమార్ స్వామి గౌడ్, శ్రీహరి గౌడ్, సందీప్ గౌడ్, భాను గౌడ్, శ్రీకాంత్ గౌడ్, అభిలాశ్ గౌడ్, రమేశ్ గౌడ్, మదుసుధన్ గౌడ్, రాజు గౌడ్, పోలెపల్లి సందీప్ గౌడ్, మాదవులు, జాంగారి రవి, ఖదీర్, నీరటి వాసు, బాలు నాయక్ పాల్గొన్నారు.

## త్వరలోనే పేదలకు ఇండ్ల పంపిణీ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): నియోజకవర్గంలోని పేదలకు త్వరలోనే డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేసి అందిస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని పలువురు పేద ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ డబల్ బెడ్‌రూమ్‌లు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఇప్పటికే విద్యుత్, తాగునీరు, డ్రైనేజి సదుపాయాల ఏర్పాటు కోసం అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గతంలోనే ప్రభుత్వంతో మాట్లాడి మౌళిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తే అవికాస్త నిర్మాణాల బకాయిల కిందకు జమయినట్లు తెలిపారు. అందుకే ఇండ్ల పంపిణీ విషయంలో ఆలస్యం జరిగిందన్నారు. ముందుగా లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తామని ఆ తరువాత కనీస సౌకర్యాలను పూర్తి చేసి వారికి అందిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇండ్ల పంపిఫీ ఆలస్యం జరగదని హామీ ఇచ్చారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

- సమావేశానికి ముఖ్య అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ
- పెన్షన్లు పెంచాలని చలో హైదరాబాద్ పేరడ్ గ్రౌండ్స్ కు డిసెంబర్ 9





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 18): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తోపాటు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఇన్చార్జీలు మండల నాయకులతో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని వారు మాట్లాడారు... ఆసరా పింఛన్, వృద్ధుల వితంతువుల వికలాంగుల పెన్షన్ పెంచాలని చలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ డిసెంబర్ 9 జరగబోయే సభ నిర్వహణలో భాగంగా రాష్ట్ర సమీక్ష సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుగళ్ళ బాబు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బోర్ర రవి మాదిగ, రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బాలాపూర్ మండల్ ఎంఆర్పిఎస్ ఇన్చార్జి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాదిగ పెద్దలు కర్రే కృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ, జై. యాదయ్య మాదిగ, మాస్కురి శ్రీశైలం మాదిగ, బోయిని ఎల్లన్న మండల కన్వీనర్ వంక ప్రభాకర్ మాదిగ, పుట్టగల రాము మాదిగ, వంక ఉపేందర్ మాదిగ, డీకే నరసింహ మాదిగ, చింతల చిన్న మాదిగ, పుల్లయ్య, ముచ్చర్ల ఆనంద్ మాదిగ, యాంజాల శివకుమార్ మాదిగ, దేవేందర్, కర్రె పోచయ్య మాదిగ, మహిళా నాయకురాలు జంగిల్ ఇంద్ర, అరుణ్ అక్క,మల్లేష్, రఘుపతి, భాష ఎన్డీఏ డబ్ల్యూఏ వికలాంగుల అధ్యక్షులు మాచర్ల మహేష్, రామకృష్ణ, బలరాం కుమార్, డోలో ప్రకాష్, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# భావిలో పర్మిషన్ ఏంటి భాయ్...







**మొదటిపేజీ తరువాయి...**
టౌన్ ప్లానింగ్ అధికారులు మంజూరు చేయడంతో బిల్డర్ మూసేసిన బావిని తవ్వకాలు చేస్తున్నారు. ఇలాంటి బావి ఉన్న స్థలంలో నిర్మాణాలు చేసి ఎంత మంది ప్రాణాలను గాలిలోకి కలుపుతారో అర్థం కావడం లేదు. రూపాయ రూపాయ ఖర్చు పెట్టి సొంత ఇంటి కళ నేరవేర్చుకోవడం కోసం అనేక రకాల ఇబ్బందులు పడి లోన్ తీసుకొని మరి ఇళ్లు తీసుకుంటే అది బావి అని తెలియక సొంత క ళ నేరవేరింది అని ఆనంద పడుతుంటారు. కాని బావి కుంగితే బావి తరం ఏమి కావాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణం చేస్తుంటే నిమ్మకు నిరేత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారు మున్సిపల్ కమిషనర్, సిడిఎమ్ఏ డైరెక్టర్, విజిలెన్స్ అధికారులు. మున్సిపల్ అధికారులలో ఇంత చలనం లేకుండా ఉండడంతో ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. యూ.ఎల్. దేవాదాయ భూములు, చెరువులు, నాళాలు, స్మశానాలు, బావులు, ఏది వదలకుండా నిర్మాణాలు చేస్తున్నారు. ఎండోమెంట్ అని ప్రతి ఒక్కరికి తెలిసిన పచ్చినిజం సర్వే నెంబర్ 116 మార్చి 117వేసి నిర్మాణాలు చేస్తున్నారు బడాబాబులు. అలాగే వర్షాకాలం సెల్లార్లు తీయవద్దు అని నిబంధనలు ఉన్నా కూడా నియమాలు తుంగలో తొక్కుతున్నారు బిల్డర్స్. భారీ సెల్లార్లు తీస్తున్న వారికి నామ్‌కెవాస్తు నోటీసులు ఇస్తున్నారు. అల్కాపూరి టౌన్‌షిప్ ప్రధాన రహదారి రిలయన్స్ పక్కనే స్విమింగ్ పూల్ తలపిస్తుంది. తెలియని వారు అటూగా వెళ్తే ఎక్కడ తెలుతామో కూడా తెలియని స్థితి. దేవాదాయ భూముల్లో ఇదే తంతు నిర్మాణాలు చేస్తున్నా నోటీసులు ఇచ్చి మౌనం పాటిస్తున్నారు అధికారులు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన వారే భక్షకులకు భారీ అభయం ఇస్తున్నారు. మణికొండ మున్సిపల్‌లో ఏమి జరుగుతుందో ఒకసారి కూడా ఇటువైపు కానరాని జిల్లా కలెక్టర్ యంత్రాంగం మరియు కమిషనర్ ఉన్నాడంటే ఉన్నారు అంతే. పేదలపై చూపిస్తున్న ప్రతాపం మోటా బాబులు, బిల్డర్స్‌పై ఎందుకు చూపెట్టడం లేదని పలువురు స్థానికులు వాపోతున్నారు. ఏది ఏమైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకొని ముందుకు సాగకూంటే ప్రభుత్వ భూములు కొన్ని రోజులలోనే మాయం కావడం తధ్యం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చెరువు కాదు...షాద్‌నగర్-పరిగి బీటి రోడ్డు...





కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు18): వర్షం వస్తే చాలు.. ఆ రోడ్డు గుండా వెళ్లాలంటే వాహనదారులు.. ఆర్‌టీసీ బస్సుల డ్రైవర్లు భయపడుతుంటారు. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని జంకుతుంటారు. మరి ఆ రోడ్డు ఎక్కడో మారుమూల గ్రామంలో లేదు. మండల కేంద్రంలో షాద్‌నగర్-పరిగి రోడ్డు దుస్థితి ఇది. వివరాల్లోకి వెళితే... ప్రతి సంవత్సరం వర్షా కాలంలో కొందుర్గు మండల కేంద్రం శివారులో షాద్‌నగర్-పరిగి బీటి రోడ్డు మధ్యలో గుంతలు పడుతుంటాయి. అధికారులు వర్షాకాలంలో అప్పటి పూర్తికి ఈ గుంతల్లో నల్ల మట్టి పోయించి, తాత్కాలిక మరమ్మత్తులు చేస్తుంటారు. వర్షాకాలం ముగిశాక, షరా మాములే, ఆ రోడ్డు గురించి ఎవరు పట్టించుకోరు. మళ్లీ వర్షాకాలం వచ్చి గుంతలు పడ్డాకా, మరమ్మత్తులు చేస్తుంటారు. ఇలా ప్రతి సంవత్సరం జరుగుతున్నా, అధికారులు మాత్రం సమస్యను శాశ్వాతంగా పరిష్కారం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు.మండల కేంద్రం నుంచి వెళ్లే షాద్‌నగర్-పరిగి ప్రధాన రోడ్డు, ముంబాయి బైపాస్ రహదారి ఇది. ఇంత ప్రాధాన్యత ఉన్న బీటి రోడ్డు మధ్యలో గుంతలు పడుతున్నా, ఎవరు పట్టించుకోవడం లేదని వాహనదారులు, వివిధ వాహనాల డ్రైవర్లు వాపోతున్నారు. రోడ్డు పక్కనే ఉన్న అంతర్గత మురుగుకాలువ నీరు కూడా బీటి రోడ్డు మధ్యకు వస్తుండడం, ఈ మురుగునీటికి, వర్షపు నీరు తోడు అవుతుండడంతో, బీటి రోడ్డు కాస్తా, చెరువును తలపిస్తుంది. మండల కేంద్రం నుంచి ఇటు షాద్‌నగర్‌కు వెళ్లే వాహనాలు మండల కేంద్రం చౌరస్తా నుంచి స్పీడ్‌గా వస్తుంటాయి. దగ్గరకు వచ్చేంత వరకు బీటి రోడ్డు మధ్యలో ఉన్న గుంతలు కనిపించకా, చాలా మంది ద్విచక్ర వాహనదారులు ఆ గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. షాద్‌నగర్ నుంచి కొందుర్గు వచ్చే వాహనదారులు మండల కేంద్రం శివారులోకి రాగానే తమ వాహనలను డ్రైవర్లు తప్పని సరిగా కుడి వైపుకు తిప్పాల్సిందే. లేదంటే వర్షపు నీరు నిండిన గుంతల్లో కూరుకుపోవాల్సిందే. ఇటు షాద్‌నగర్ నుంచి, అటు పరిగి వైపు నుంచి వస్తున్న వాహనాలు ఇక్కడికి రాగానే ఒకె వరుసలో ఎదురెదురుగా రావాల్సిందే. గుంతల్లో నుంచి తమ వాహనాలను పోనీయాలంటే రెండు వాహనాల డ్రైవర్లు ఒప్పుకోరు. దీంతో డ్రైవర్ల మధ్యన తరుచుగా గొడవలు జరుగుతూనే ఉంటాయి. ఆర్‌టీసి బస్సుల డ్రైవర్లు సైతం ఇబ్బందులు పడుతుంటారు. తమ బస్సులు ఎక్కడ గుంతల్లో కురుకుపోతాయోనని భయపడుతుంటారు. ఇకనైనా అధికారులు స్పందించి షాద్‌నగర్-పరిగి రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను పూడ్పించి, శాశ్వాత పరిష్కారం చేయాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు. కొందుర్గు, జిల్లేడ్-చౌదరిగూడ మండలాలకు తరుచుగా వచ్చే షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రెండు మండలాలకు చెందిన వివిధ శాఖల మండల అధికారులు ఈ రోడ్డు గుండానే వెళ్తుండడం కొసమెరుపు.





తాండూరు ఎమ్మెల్యే బుయ్యని

# సీజనల్ వ్యాధులు రాకుండా కట్టు దిట్టమైన చర్యలు వెంటనే తీసుకోవాలి

● గల్లీల్లో, గ్రామాలల్లో అవగాహన కల్పించాలి ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 18)** సీజనల్ వ్యాధులు రాకుండా వెంటనే తగిన జాగ్రత్త లు తీసుకోవాలి అని, నిరంతరం వైద్య శాఖ విభాగం అప్రమత్తంగా ఉండాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు జిల్లా వైద్య అధికారిని లలిత దేవి, తాండూరు అస్పత్రి సూపరిండెంట్ సునీత తో ఫోన్ లో మాట్లాడారు. ప్రస్తుతం జోరుగా ఏడాతేరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉంది అని అన్నారు. తాండూరు లో డెంగీ కేసుల తీవ్ర త గురించి, నివారణచర్యల గురించి వైద్య అధికారులతో అరా తీశారు. డెంగీ వ్యాధి కేసులు పెరుగకుండా చర్యలు చేపట్టాలి అని అన్నారు. తాండూరు టౌన్ గల్లీలల్లో, గ్రామాలల్లో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ ను నియమించి ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ప్రభుత్వఅస్పత్రి తో పాటు అన్నీ సబ్ సెంటర్స్ లల్లో సరిపడే మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలి అని, ఏదైనా కొరత ఉంటే తమ దృష్టికి తేవాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైద్య అంశం తో పాటు మిగితా శాఖ ల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. వర్షాలు జోరుగా కురుస్తు న్నందున ఎక్కడ ఏ ప్రమాదం జరుగకుండా, ప్రజల కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

# కొంత యూరియా సమస్య ఉంది




*మొదటిపేజీ తరువాయి...*

మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఆగస్టు నెలకు సంబంధించి 11,200 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, ఇప్పటివరకు 4250 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించడం జరిగిందని, వరి నాట్లు వేసే దశలో ఉన్నది, ఈ నెల చివరి నాటికి రైతులకు మొదటి దఫా యూరియ అందుబాటులో ఉందని, జిల్లా లో టాస్క్ ఫోర్సు బృందాలను ఏర్పాటు చేస్తామని, నానో యూరియ వాడకం పై రైతులకు అవగాహనా కలిపిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వ్యవసాయ అధికారి రాజా రత్నం, జనరల్ మేనేజర్ మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి, సంబంధిత అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలతో సమన్వయం చేయాలి

## : కలెక్టర్ మను చౌదరి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

మొదటిపేజీ తరువాయి... కలెక్టర్ మిక్కిలినేని మాట్లాడుతూ,..జిల్లా వ్యాప్తంగా 17 చెరువులలో నిమజ్జనం జరిగేలా పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి రూట్ మ్యాప్ రూపొందించి, అవసరమైన రోడ్డు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిమజ్జన వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారులు సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద తగిన బందోబస్తు ఉండేలా చూడాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాలలో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ మత్స్యశాఖ అధికారులకు ఆదేశించారు. అదనంగా తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం, లైటింగ్, మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులు ముగిసి నిమజ్జనం చేసే సమయంలో అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. భారీ విగ్రహాల రాకపోకల సమయ ంలో విద్యుత్ తీగలకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ జెనరేటర్లు ముందస్తు జాగ్రత్తగా సిద్ధం ఉంచాలని సూచించారు.నిమజ్జన ప్రదేశాలలో వైద్య శిబిరాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండేలా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, శానిటేషన్ విషయంలో పంచాయతీ శాఖ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చెరువులలో వ్యర్థాలను తొలగించి, క్షేత్రస్థాయి తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, ప్రజలకు అసౌకర్యం లేకుండా పోలీసులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న 375 జయంతి వేడులు ఘనంగా జరిగాయి.తుల్జారాంగౌడ్.



సర్వాయిపాపన్న విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు18):** సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలుగనంగా నిర్వంచినట్లు వికారాబాద్‌జల్లా ఉద్యోగుల సంఘం అద్యక్షులు జి.తుల్జారాంగౌడ్,మర్పల్లి మండల గౌడసంఘం అధ్యక్షులు నాయబ్‌గౌడ్‌లు తెలిపారు. మండలంలోని కొంశట్‌పల్లి గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి తుల్జారాంగౌడ్, నాయబ్‌గౌడ్‌లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల గౌడ్‌లు పాల్గోని పూలమాలలతో నివాళులు అర్పించారు. కృష్ణగౌడ్.రఘుపతిరెడ్డి, నర్సింములుగౌడ్, రమేశ్‌గౌడ్, నర్సింములు యాదవ్, పోచారం రాజు,గంగి, ప్రభు,తదితరులు పాల్గోన్నారు.

# డైట్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

## వికారాబాద్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ కె. రామచారి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)ః ప్రభుత్వ మరియు ప్రైవేటు డీఈడీ కళాశాలలో కాలిసీట్ల భార్తికి ఈ నెల 19, 20 తేదిలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు వికారాబాద్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామచారి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈడబ్లూఎస్ తో కలిపి మొత్తం 1131 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు https://deecet.cdse.telangana.gov.in వెబ్ సైట్‌ను లేదా నెంబర్ 7780740880 – 7097125608 ను సంప్రదించాలన్నారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లు...

## దంపతులకు తప్పిన ప్రమాదం




**యాలాల మేజర్ న్యూస్ :(ఆగస్టు18)** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు యాలాల అనుబంధ గ్రామమైన గోవిందరావు పేట్‌లో వర్షానికి సోమవారం ఉదయం మూడు గంటలకు ఇంటి పైకప్పు ఇంట్లోని దూలంతో సహా కూలి పోయింది. దీంతో ఇంట్లో నిదురిస్తున్న కరణ్ కోట్ నజీర్ ఆతని భార్య ఫాకురా బేగం శబ్దానికి లేచి చూడగా వీరు నిదురిస్తున్న ప్రక్కనే ఇంటి పై కప్పిన బండలు,దులాలు,విరిగి పడి వున్నాయి.దీంతో భార్యభర్తలు భయంతో బయటకు పరుగుతీశారు.అక్కడే ప్రక్కనే ఉన్న నజీర్ సోదరులు వారిని ప్రక్కనే ఉన్న మసీదులోకి వారిని పంపివేశారు.దీంతో వారికి ఆవాసం లేకుండా పోయింది.అయితే నజీర్ అంధుడు.ఆతని భార్య అన్నీ తానై చూసుకుంటా ఆతనికి వచ్చే పెన్షన్‌తో జీవనం కొన సాగిస్తున్నారు.ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇల్లు లేని నిరుపేదకు ఇల్లు మంజూరు చేయాలని బాధితులు గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం
19 ఆగస్టు 2025

# పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

– మాజీ శాసనమండలి చైర్మెన్ స్వామిగౌడ్, బీజేపీ నేత వీరేందర్‌గౌడ్





కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను సాధించేందుకు బలహీనవర్గాలు కృషి చేయాల్సిన అవసరం చాలా ఉందని మాజీ శాసనమండలి చైర్మెన్ స్వామిగౌడ్, బీజేపీ నేత వీరేందర్‌గౌడ్‌లు అన్నారు. కేశంపేట మండలం సంగెంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాటాలను నాయకుడు వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు మద్దూరి అశోక్‌గౌడ్, సంగెం గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. కేశంపేటలో

పెత్తందారీ వ్యవస్థపై తిరుబాటు చేసి బడుగు బలహీనవర్గాల పక్షాన నిలిచి, గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు కేశంపేట మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, గౌడ సంఘం మండలాధ్యక్షుడు రమణగౌడ్, డాక్టర్ ప్రణీత్‌రెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, శివాజీ, భైకని శేఖర్, పోలెమోని సతీష్, మంగళి శంకర్, రొయ్యల అంజయ్య, హరికిషన్‌రెడ్డి, నక్క కృష్ణ, గౌడ సంఘం నాయకులు పాండుగౌడ్, తిరుమలయ్యగౌడ్, భాస్కర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, తిరుపతిగౌడ్, రాజేందర్‌గౌడ్, శివగౌడ్, మణికంఠగౌడ్, మనోహర్‌గౌడ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్‌కు ఘన నివాళి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి కార్యక్రమాన్ని సోమవారం నందిగామ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అగ్గి మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ కుమారస్వామిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ చించేటి కృష్ణాగౌడ్‌లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల గౌడసంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్వాయిపాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగులాయి సామ్రాజ్యంలో బహుజనుల పట్ల జరుగుతున్న అణిచివేత, వివక్షను ఏవిధంగా ఎదుర్కొన్నారో మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు అగ్గి మహేష్ గౌడ్, పెంటయ్య గౌడ్, అగ్గి జంగయ్య గౌడ్, చించేటి శివకుమార్ గౌడ్, చించేటి చిన్నకృష్ణగౌడ్, చించేటి బాలరాజు గౌడ్, చించేటి రాజు గౌడ్, సారా అంజయ్య గౌడ్, మెక్కొండ ఆనంద్ గౌడ్, బంటారపు జంగయ్య గౌడ్, బంటారపు లింగం గౌడ్, ఎదిరే శ్రీహరి గౌడ్, సారా బాలయ్య గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, పాశం బాలరాజ్ గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి వేడుకలు

★నల్లవారిపల్లి, మాడ్గులలో పాపన్నగౌడ్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించిన గౌడసంఘం నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): మొగులాయి చక్రవర్తుల అణిచివేతలకు ఎదురొడ్డి పోరాడిన బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 375వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నల్లవారిపల్లి గ్రామంలో ఆయా గ్రామాల గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటాలకు గౌడసంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్లవారిపల్లిలో జరిగిన కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బాలగోని రాజేష్‌గౌడ్, బాలగోని కాటంరాజుగౌడ్, బాలగోని మల్లేష్ గౌడ్, మారుపాకుల శివరాజుగౌడ్, మారుపాకుల శ్రీశైలం గౌడ్, బాలగోని శ్రీకాంత్, జెల్ల మహేష్, జెల్ల కిషోర్, గట్టు శ్రీశైలం, మారుపాకుల శ్రీశైలం, మారుపాకుల శివ, మారుపాకుల శ్రీను కోమ్మగొని జగన్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దేవయ్య గౌడ్, నారయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, కాటంగౌడ్, శ్రీను గౌడ్, కృషయ్య, శ్రీనివాస్, శివ, రాజు, మహేష్, చంటి, చంద్రశేఖర్, రాజు, బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పబ్బు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధిని పేదలకు వరం

మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 18): ఆనారోగ్యంతో బాధపడుతు మెరుగైన చికిత్సకై ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని పేద లకు వరమని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన తల్లోజు మాధవ చారీ,సౌడపు జ్ఞానేశ్వర్ గౌడ్‌లు అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన చికిత్సపొంది సీఎం రిలీఫ్ పండ్‌కు దర ఖాస్తు చేయగా చెరో 60 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కులను సోమవారం కెఎల్ఆర్ క్యాంపుకార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు అందించారు. సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్దంగా ఉందని తెలిపారు. ఆరోగ్యం పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, నాయకులు సౌడపు శేఖర్ గౌడ్, ఎండి ఖదీర్, కుమ్మరి కృష్ణయయ, బొక్క దామోదర్ రెడ్డి, శంకర్ గౌడ్, నర్సింహచారీ,బొక్క హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

– ధర్మసమాజ్‌పార్టీ, గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు





కొందుర్గు, మేజర్ న్యూస్ (ఆగస్టు18): తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ధర్మసమాజ్ పార్టీ మండల కన్వినర్ డప్పు రవీందర్ కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని ముఖ్య చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ 1650వ సంవత్సరంలో వరంగల్ జిల్లాలోని తాటికొండ గ్రామంలో ఓ సాధారణ గౌడ కుటుంబంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మించారని, బాల్యంలోనే తమ గౌడ కులవృత్తి చేయనని తన తల్లి దగ్గర ప్రతిజ్ఞ చేశారని, సమ సమాజ స్థాపన కోసం 12మంది తన తనుచరులతో మొదలైన సైన్యం 12వేల మందికి చేరిందని, తన సైన్యంతో ఔరంగజేబుకు మొచ్చెమటలు పట్టించారని గుర్తు చేశారు. అప్పట్లోనే బహుజనులకే రాజ్యాంధికారం దక్కాలని. సమాజంలో అన్ని కుల వృత్తుల వారిని ఏకం చేసి, పోరాటం చేశారని తన ప్రాంతంలోని ప్రజలను వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించారని వివరించారు. కార్యక్రమంలో డిఎస్పీ నాయకులు పెంటయ్య, రాములు, సంజీవ, శ్రీనివాస్, సయ్యద్ వహీద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో...

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను బస్టాండ్ ఆవరణలో గౌడ సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గుండుమళ్ల జగదీశ్వర్ గౌడ్, జి శంకర్ గౌడ్, జి సుభాష్ గౌడ్, జి రాఘవేందర్ గౌడ్, పి రాజు గౌడ్, కందుకంల కృష్ణయ్య గౌడ్, శ్రీనివాసా చారి తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ విగ్రహ శంకుస్థాపనలో మండల గౌడ సంఘం సభ్యులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): బహుజన వీరుడు, గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ శంకుస్థాపనకు కందుకూరు మండల గౌడ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. సోమవారం సోమవారం సచివాలయం ఎదురుగా ట్యాంక్‌బండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, గౌడ సంఘం నాయకులతో కలిసి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం గౌడ సత్రం అధ్యక్షురాలు అనురాధపాండురంగం గౌడ్, మండల గౌడ సంఘం సభ్యులు రమేష్ గౌడ్, పాండు గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

● పెండింగ్ లేకుండా తక్షణమే పిర్యాదులపై స్పందించాలి : కలెక్టర్ మను చౌదరి



ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):**
ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులపై అధికారులు ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి స్పష్టంగా ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ -ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని అన్నారు. స్వీకరించిన అర్జీలపై ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత శాఖలకు పంపించాలి. ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు వ్యవహరించాలని సూచించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి.అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు.సోమవారం రోజు ప్రజావాణిలో 65 అర్జీలు వచ్చాయి. వాటిలో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్యా, పౌరసరఫరాలు తదితర శాఖలకు సంబంధించినవి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగులయ్య గౌడ్

**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18)**ః పీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగులయ్య గౌడ్ అన్నారు. సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని దోమ మండల పరిధిలో ని మల్లెపల్లి గ్రామంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన



రాజు పాపన్న అని కొనియాడారు. జమిందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## లింగాయకుంట చెరువు ఎఫ్.టీ.ఎల్.లో

# అక్రమ లేఅవుట్లు - బిల్డింగ్‌లు

● తుమ్మల శ్రీనివాస్ రెడ్డి సహా బిల్డర్లపై.. రైతు ఫిర్యాదు

● హైకోర్టు ఆదేశాలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్టు,18):**
మేడ్చల్ మండలంలోని ఖాజిగూడ గ్రామ రైతు గుర్రాల రాజు జిల్లా కలెక్టర్ దృష్టికి ఒక సంచలన అంశాన్ని తీసుకువచ్చారు. తుమ్మల శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతరులు తమ భూములను అక్రమంగా ఆక్రమించి, లంచాల ద్వారా హెచ్ఎండీఏ లేఅవుట్ పర్మిషన్లు పొంది, లింగాయకుంట చెరువు పరిధిలోనే ప్లాట్లు విక్రయిస్తూ, బిల్డింగ్ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆయన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేశారు.

**భూమిని ఆక్రమించి పంటలు ధ్వంసం**
రైతు గుర్రాల రాజు తాతగారు గుర్రాల బాలయ్య వారసత్వంగా సంక్రమించిన భూమి (సర్వే నంబర్లు 12, 13, 14, 15, 16, 17, 20, 25, 33, 34, 35, 36 %-% మొత్తం 1 ఎకరం 30 గుంటలు)లో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే కరోనా కాలంలోనే తుమ్మల శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతరులు పోలీసుల సహకారంతో భూమిలోకి చొరబడి, పంటలు ధ్వంసం చేసి, తమపై తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. ఆ తర్వాత ప్లాట్లు వేసి విక్రయించడం మొదలుపెట్టారని వివరించారు.

**చెరువు ఎఫ్.టి.ఎల్.లో లేఅవుట్**
సర్వే నంబర్లు 12 నుండి 22 వరకు లింగాయకుంట చెరువు (F.T.L., ID No%. 2852) పరిధిలోకే వస్తాయని హెచ్ఎండిఏ వారు 23-07-2014న ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, అక్రమంగా లేఅవుట్ పర్మిషన్ (Lr.No.1000762/MP/Plg/HMDA/2014, తేది: 04-09-2015) ఇచ్చారని గుర్రాల రాజు ఆరోపించారు.

**హైకోర్టు ఆదేశాలూ అమలు కాలేదు**
ఈ అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో WP.No.14820/2025 వేయగా, 02-05-2025న ఎలాంటి నిర్మాణాలు అనుమతించరాదని, భూమి స్వరూపం



మార్చకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. అయితే, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ మాత్రం తుమ్మల శ్రీనివాస్ రెడ్డి నుండి లంచాలు తీసుకుని, హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా, నిర్మాణాలు కొనసాగేందుకు వీలు కల్పిస్తున్నారని ఆరోపించారు.

**హెచ్ఎండీఏ నిర్లక్ష్యం**
హెచ్ఎండీఏ కమిషనర్ కూడా 14-07-2025న మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు అక్రమ నిర్మాణాలు ఆగలేదని తెలిపారు. అంతేకాదు, ఇనాం భూములకు ఓఆర్సీ సర్టిఫికెట్ లేకపోయినా, లంచాల బారిన పడిన హెచ్ఎండిఏ అధికారులు లేఅవుట్ పర్మిషన్లు ఇచ్చారని ఆరోపించారు. విక్రయదారుల పేర్లపై రెవెన్యూ రికార్డులు లేకపోయినా, పలు నకిలీ సేల్ డీడ్స్ చూపించి 13 ఎకరాల 38 గుంటల భూమిని అక్రమంగా లేఅవుట్‌లో చేర్చారని తెలిపారు.

**చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**
“లింగాయకుంట చెరువు పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ లేఅవుట్లు, నిర్మాణాలను వెంటనే ఆపి, ఇప్పటికే కట్టిన బిల్డింగ్‌లను కూల్చివేయాలి. తుమ్మల శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర బిల్డర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే హెచ్ఎండీఏ అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు లంచాల ద్వారా ఇచ్చిన అక్రమ లేఅవుట్ పర్మిషన్లను రద్దు చేయాలి” అని గుర్రాల రాజు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న త్యాగాలు తరతరాలకు స్ఫూర్తి

● కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు,18):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని పేర్కొన్నారు. ఆయన చేసిన త్యాగాలు, పోరాటం తరతరాలకు ప్రేరణనిస్తా యని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన దారి స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించాలం టూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్, జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి టి. ఝాన్సీ రాణి,డీసీవో వెంకట్ రెడ్డి, ఎల్డిఎం శివ ప్రసాద్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నవీన ఆదర్శలో కృష్ణాష్టమి వేడుకలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. పండగ ప్రాముఖ్యత, విశిష్టతను ప్రిన్సిపాల్ డివీ. నరేశ్ రాజ్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాకొండలోఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎండిఓ పి.గ్యామా



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)ః**
దోమ మండల పరిధిలో ని రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎండిఓ పి.గ్యామా పరిశీలించారు. వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చినవారు తొందరగా బేస్మెంట్ పూర్తిచేయాలనిసూచించారు .ఇందిరమ్మ ఇల్లు వచ్చి ఇప్పటికీ పూర్తి కానీ ఇండ్లు తొందరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు పి. గ్యామా తెలియజేశాడు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసినవారికి లబ్ధిదారులకు ఫస్ట్ విడతలో 1 ఒక లక్ష రూపాయలు మీ యొక్క అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని లబ్ధిదారులకు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్నగౌడ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

## –చేవెళ్లలో సర్దార్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) : బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడువాలని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి,మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి,కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375 జయంతి సందర్భంగా సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలోని ఆయన విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అందరికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. బహుజన రాజ్యాధికార పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఒక కులానికి మాత్రమే పరిమితం చేయడం బాధాకరమన్నారు. సర్దార్ పాపన్నగౌడ్ అన్ని కులాల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు ప్రకాష్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, రాముగౌడ్, అంజన్‌గౌడ్, నరేందర్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, జయశంకర్‌గౌడ్, కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్దన్, మాజీ డైరెక్టర్లు అబ్దుల్ గని, వివిధ పార్టీల నాయకులు శర్వలింగం, ఆంజనేయులుగౌడ్, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, దండు సత్తి, పడాల రాములు, శ్రీనివాస్‌గౌడ్, ఊరడి రాంప్రసాద్, మాణిక్యరెడ్డి, చాకలి కృష్ణా, బ్యాగరి సుదర్శన్, జై సింహారెడ్డి, పడాల జనార్దన్ ఉన్నారు.

# బహుజన ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్నగౌడ్

## గౌడ సంఘం ఆధ్వర్యంలో 375 జయంతి వేడుకలు






కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): ఎక్కడైతే అన్యాయం దోపిడి, పీడన ఉంటుందో అక్కడే ఉద్యమం నుండి పుట్టిన ప్రజావీరుడు బహుజన ధీరత్వానికి ప్రతీక ప్రజలచే ఆరాధించే గొప్పవ్యక్తి సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ అని గౌడ సంఘం కందుకూరు మండల గౌడ సంఘం సభ్యులు పేర్కొన్నారు. సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 375 జయంతిని పురస్కరించుకుని సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ మొఘలుల పాలనకు సమాంతరంగా స్వయం పాలన చేసి బహుజన హిందూ కులాల గౌడ మహావీరునిగా చరిత్ర సృష్టించారన్నారు. వరంగల్లు జిల్లా జనగామ తాలూకా కిలాసాపూర్ గ్రామంలో గౌడ కులంలో పుట్టిన పాపన్నగౌడ్ కల్లు గీసే వృత్తి చేసి చేసేవాడని గుర్తు చేశారు. పాపన్న తల్లి గీత వృత్తి చేసుకుని బ్రతకమని కోరిన, ఆయన అమాయక గీత కార్మికులను, సబ్బండ ప్రజలను దోచుక తింటున్న విదేశీ పాలక వర్గాల మీద అగ్రహంతో ఉండేవారన్నారు. గౌడ కులంలో పుట్టిన సాధారణ వ్యక్తి రాజ్యాధికార కాంక్ష అతన్ని ఇంత మహోన్నత శక్తి మార్చగలిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఈత తాటి వనాలకు పెంచడానికి భూమి కేటాయించాలని కోరారు. గౌడ యువతియువకులు పాపన్న అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. సూచించారు. అనంతరం మండలంలోని గౌడ సంఘ సభ్యులను సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనేగౌని అంజయ్య గౌడ్, రమేష్ గౌడ్,సరికొండ వెంకటేష్ గౌడ్, ఆనేగౌని పాండుగౌడ్, దేవేందర్ గౌడ్, సదానందం గౌడ్, పల్లె కృష్ణగౌడ్, ఆనేగౌని యాదగిరిగౌడ్,శంకర్ గౌడ్, రవిందర్ గౌడ్, దామోదర్ గౌడ్, కృష్ణ గౌడ్, రాకేష్ గౌడ్, గౌడ్,కె.బాబుగౌడ్, ఎస్.శేఖర్ గౌడ్, సిద్దేశ్వర్ గౌడ్,మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, పల్స శ్రీనివాస్ గౌడ్, పోతురాజు నర్సింహ గౌడ్,సౌడపు వెంకటేష్ గౌడ్, బుడ్డోళ్ల మల్లేష్ గౌడ్, టీ.రాజు, రాములుగౌడ్, టి.శ్రీనివాస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాటి పాలకుల అరాచకాలను తుదముట్టిచిన యోధుడు



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ **375** వ జయంతి వేడుకలు

తలకొండపల్లి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యాక్షులు బత్తుల బాలకుమార్ గౌడ్ మాట్డాతూ తెల్లోడిమీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోషించదగిన విషయమని కానీ తెల్లోడు మన దేశంపై కన్నేయడం కంటే ముందే సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని, తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడిగా చరిత్రకెక్కిన ఒక బహుజన వీరుడిగాథ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర అందరికీ ఆదర్శం అని బాలకుమార్‌గౌడ్ తెలిపారు. బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్దంలోనే గొంతెత్తి నినదించడమే కాకుండ పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఎందరో మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం అనడంలో ఎలాంటి సందేహం లేదని, భావితరాలకు పోరాట స్ఫూర్తినిచ్చే వారి జీవితాలు చరిత్ర పుటల్లో ఘన కీర్తిని సొంతం చేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల గౌడ సంఘము అధ్యక్షులు బత్తుల బాల కుమార్ గౌడ్, తాలూకా యువజన ఉపాధ్యక్షులు తిరుమణి రవి గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోకరాల అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమణి గణేష్ గౌడ్, మండల ప్రచార కార్యదర్శి తిరుమణి విష్ణు గౌడ్, మండల ఉపాధ్యక్షులు జినుకుంట్ల ప్రదీప్ గౌడ్, రావిచెడు స్వామి గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, కానం జగదీష్ గౌడ్, నాయిని లక్ష్మి కాంత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్, రవి నాయక్, నాయిని కుమార్ గౌడ్, మాదగారి మల్లేష్ గౌడ్, కానం సురేష్ గౌడ్, కానం మధు గౌడ్, కానం అల్లాజిగౌడ్, తిరుమణి రాకేష్ గౌడ్, గంగ రాములు గౌడ్, తిరుమణి శివకుమార్ గౌడ్, ఆవులుదాసు మల్లేష్ గౌడ్, గంగా శివ గౌడ్, శేఖర్ గౌడ్, గంగా నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు18) మహేశ్వరం మండల అమీర్ పేట్ గ్రామానికి చెందిన కమ్మరి శ్రీనయ్య కు గతం లో వైద్య ఖర్చులు కాగా స్థానిక కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌ని సంప్రదించగా కేఎల్‌ఆర్ రంగారెడ్డి ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుచే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 30,000 మంజూరు చేయించడం జరిగింది. సోమవారవ మంజురైనా చెక్కు ను భాదితునికి అందజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,ఆవుల యాదయ్య,కాంగ్రెస్ నాయకులు , మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి, ఎర్ర చంద్రమోహన్, హైతబాద్ రాజు, ఆవుల రమేష్ పసునూరి నారాయణ పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి పెద్దచెరువు వద్ద గ్రామస్తుల సంబరాలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి నోటిఫైడ్ పెద్దచెరువు నిండడంతో సోమవారం గ్రామ నాయకులు పల్లె ఆనంద్‌కుమార్, రైతులు చెరువు వద్ద సంబరాలు నిర్వహించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి చెరువులోకి పూర్తిస్థాయిలో నీరు చేరి అలుగు పారుతుండడంతో గ్రామస్తులు గ్రామం నుంచి బ్యాండు మేళాలతో ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, నాయకులు శేఖర్‌రెడ్డి, సూరం శ్రీను, మల్లేష్‌గౌడ్, శివకుమార్, సత్యనారాయణలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

## –చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, ఏసీపీ కిషన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 27)ః గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కేజీఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం వినాయక ఉత్సవాలు కమిటీ సభ్యులు, మైనార్టీ సోదరులతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గణేష్ నవరాత్రి ఉత్సవాలను కులమతాలకతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో మండపాల వద్ద వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉండాలని, గణేష్ మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం తాగి మండపాల వద్దకు రావద్దని తెలిపారు. కాలనీవాసులు ఒకేచోట ఏకమై ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాలకు పోలీస్ శాఖ అనుమతి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ అనుమతి తీసుకోవడం వలన తమకు మండలంలో ఎన్ని వినాయక ప్రతిమలు ఉన్నాయని తెలుస్తుందని, ఎన్ని రోజులకు నిమజ్జనం చేస్తారని తెలుపడంతో బందోబస్తు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ అధికారుల అనుమతి పొంది కరెంట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని, నిమజ్జన కార్యక్రమంలో పోలీస్‌శాఖ, రెవెన్యూశాఖ అందుబాటులో ఉంటుందని తెలిపారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో రోడ్డుకు ఒకేవైపులా ఉండేలా చూసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. అనంతరం నిమజ్జనం చేసే చేవెళ్ల పుష్కరిణీ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా పుష్కరిణీ వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు సంతోష్‌రెడ్డి, శిరీష, తేజస్విని, వనం శిరీష, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

# కుల్కచర్లలో ఘనంగా సర్దార్ సర్వాయి
# పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవ



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):** గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీశాలి, ఔరంగజేబుకే ముచ్చమటలు పట్టించిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు మండల నాయకులు అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు కుల్కచర్ల మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాలె కృష్ణయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని.భీంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, స్థానిక ఎస్ఐ రమేష్ కుమార్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, మాజీ ఎంపీపీ ఆంజనేయులు గౌడ్, పి వెంకటయ్య గౌడ్, సీనియర్ పాత్రికేయులు శివకుమార్ గౌడ్, అంగడి సురేష్, పరిగి పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, బిజేపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు, మాజీ సర్పంచ్ జానకి రామ్ చౌహన్, మాజీ ఎంపిటిసి సిహెచ్ ఆనందం, తుప్పలి.అశోక్ కుమార్, విజయ్ గౌడ్, అశోక్ గౌడ్, కాంగారి ఆంజనేయులు గౌడ్, జోగు రామచంద్రయ్య గౌడ్, అమృతయ గౌడ్, కాంగారి బాలకృష్ణ గౌడ్, బృంగి శ్రీశైలం, వెంకట్రాములు వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరైన నైపుణ్యత లేకపోవడంతోనే
# జీవితంలో రాణియ్యిచలేకపోతున్నారు

**- మైక్రోసాఫ్ట్ ప్రతినిధి ముఖేష్ కుమార్**




**సమవేశంలో మాట్లాడుతున్న ముఖ్య అతిధి ముఖేష్ కుమార్.**




**సమావేశంలో మాట్లాడుతున్న అభిజిత్ రావు.**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18) :** విద్యార్థులు జీవితంలో రాణించకపోవడానికి వారి వైఖరి, అలవాట్లతో పాటు సరైన సైపుణ్యత లేకపోవడమే కారణమని హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రిన్సిపాల్ గ్రూప్ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ మేనేజర్ ముఖేష్ కుమార్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీనిధి ఇన్స్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సోమవారం బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నేడు శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందిందని, దీనితో ప్రపంచ వ్యాప్తంగా 66 శాతం మంది ఇంటర్నెట్ ను, 96 శాతం మొబైల్ ఫోన్లను వినియోగిస్తున్నారని గుర్తు చేశారు. శరవేగంగా విస్తరించిన సాంకేతిక రంగమే ఈ శుభ పరిణామానికి కారణమన్నారు. ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధస్సును అన్ని రంగాల్లో వినియోగిస్తున్నారన్నారు. విద్యార్థులు నైపుణ్యత, ఆటిట్యూడ్, స్కిల్స్, హబిట్స్ కలిగిఉన్నప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని తెలిపారు. సృజనాత్మకతను ఉపయోగించి వాస్తవ సమస్యల పరిష్కారాలను కనుగోవాలని సూచించారు. అంతకు ముందు శ్రీనిధి విద్యా సంస్థల సిఈఓ కె.అభిజిత్ రావు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యత పెంపొందించే విధంగా తీర్చిదిద్దే విధంగా యాజమాన్యం కృషి చేస్తుందని, ఇది ఒక విద్యా సంస్థ మాత్రమే కాదు, భవిష్యత్ నాయకులు, ఆవిష్కర్తలకు వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.టి.సీహెచ్. శివారెడ్డి, అకడమిక్స్ డీన్ డాక్టర్ బి.కుమార్ స్వామి. విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ పాలకవర్గ పదవి కాలం పెంపు పట్ల క్షీరాభిషేకం..



**క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గం పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించడాన్ని హర్షిస్తు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. కుల్కచర్ల కేంద్రాలోని పిఏసిఎస్ కార్యలయం ఎదుట సోమవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, పిఏసి ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు.వారు మాట్లాడుతూ.. రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీల పరిధిలో రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ బక్కా రెడ్డి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు పెంటమీది వెంకట య్య గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివ రామ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచందర్, భరత్ రెడ్డి, మండల నాయకులు అమృతయ్య, ఐలగారి కృష్ణ య్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి రోడ్డుపై ఏర్పడిన గుంతలు
### పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):** కుల్కచర్ల మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ ప్రధాన రోడ్డు మీద గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద గుంత ఏర్పడటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ సంఘటన స్థలానికి అక్కడకి వెళ్లి రోడ్డు ను పరిశీలించారు. వెంటనే ఫోన్ ద్వారా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తక్షణ మరమ్మత్తులను చేయాలని అధికారులను ఆదేశించారు. చైర్మన్ వెంట ఏఈ మణికుమార్, పంచాయతీ కార్యదర్శి మైమున బేగం స్థానిక నాయకులు గోపాల్, సతీష్, కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి జాతర





బషీరాబాద్ మేజర్ న్యూస్ ఆగష్టు18 ) బషీరాబాద్ మండల పరిధిలో నీళ్లపల్లి గ్రామ పరిధిలో వెలసిన శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామినీ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,దేవాలయం కమిటీ చైర్మన్ పట్లోళ్ళ శ్రీనివాస్ రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, నీళ్లపల్లి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీ.కే పెంటప్ప,మాజీ ఎంపీటీసీ బాబు నాయక్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామివారికి...
### బంగారు నాగ ఆభరణం విరాళం



**కీసర, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):**కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామివారికి సోమవారం విశేష కానుక అందింది. సికింద్రాబాద్ సిక్ విలేజ్ తాడ్బండ్‌కు చెందిన సదా నరసింహారెడ్డి-పుష్పలత దంపతులు స్వామివారికి బంగారు తాపడం కలిగిన నాగ ఆభరణం, నాగ పడగలను రూ.6.5 లక్షల విలువచేసే విరాళంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నారాయణ శర్మ,ఈఓ సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు కౌకుంట్ల కృష్ణారెడ్డి, నల్ల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, రాజి రెడ్డి, పోచబోయిన రాజు యాదవ్, జూపల్లి సాయిలు, ప్రధాన అర్చకులు బలరాం శర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ శర్మ మాట్లాడుతూ, భక్తుల అంకితభావంతో ఆలయానికి అందజేస్తున్న విరాళాలు స్వామివారి సేవలో ఉపయోగపడతాయని, భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు.విరాళం అందజేసిన సదా నరసింహారెడ్డి-పుష్పలత దంపతులు మాట్లాడుతూ, “స్వామివారి కృపతో మా కుటుంబం సుఖశాంతులతో ఉంది. ఆ ఆనందాన్ని గుర్తుగా స్వామివారికి ఈ ఆభరణాన్ని సమర్పించడం మా అదృష్టం” అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

# ప్రజావాణికి 45 ఫిర్యాదులు

- వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18)**: ప్రజావాణికి వచ్చే ప్రజా ఫిర్యాదు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ, గ్రామ పంచాయతి, విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జిల్లా అదికారులనుద్దేశించి జిల్లాలో జరిగే స్కూల్స్ పెయిన్ టింగ్ పనులు, మైనర్ రిపేర్ పనులు, బయో మెట్రిక్ అటెండెన్స్, ప్యాడి ప్రోక్యూర్ మెంట్, విద్యుత్తు పలు అంశాలపై సంబంధిత అధికారులతో అరా తీశారు. బయో మెట్రిక్ అటెండెన్స్ వంద శాతం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎఓ పర్వీన బేగం, సెక్షన్ సూపరిం టెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# హిమగిరి నగర్ కాలనీలో నూతన మంచినీటి పైప్ లైన్ వెయ్యాలని వినతి

## హెచ్ఎండబ్ల్యు ఎస్ఎస్‌బి కిస్మత్పూర్ సెక్షన్ మేనేజర్‌ను కోరిన జై మాతా ది యూత్ అసోసియేషన్ సభ్యులు

గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 18) హిమగిరి నగర్ కాలనీలో నూతన మంచినీటి పైప్ లైన్ లను వెయ్యాలని హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి కిస్మత్పూర్ సెక్షన్ మేనేజర్ శ్రీనివాస్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేసిన జై మాతా ది యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమగిరి నగర్ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు.

వారం రోజులు కు ఒకసారి మంచి నీటి సరఫరా చేస్తుండడంతో నిత్యవసరాలకు నీరు లేక ట్యాంకర్లపై ఆధార పడవలసి వస్తుందని అసహనం వ్యక్తం చేశారు. హిమగిరి నగర్ కాలనీకి నీటి సమస్య కు ముఖ్య కారణం జలమండలి కార్యాలయం నుండి కాలనీకి వచ్చే మంచినీటి పైప్ లైన్ కు వెస్టాండ్ కాలనీ, చంద్రయ్య నగర్ కాలనీ వాసులు ఇష్టానుసారంగా ప్రధాన పైప్ లైన్ నుండి కనెక్షన్లు తీసుకోవడం వలన సమస్య తలెత్తిందని అన్నారు. జలమండలి కార్యాలయం కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ తమ ప్రాంతానికి నీటి సమస్య పరిష్కారం కావడం లేదని వాపోయారు. స్పందించిన మేనేజర్ శ్రీనివాస్‌హిమగిరి నగర్ కాలనీలో త్వరలోనే నూతన మంచినీటి పైప్ లైన్‌లు వేయడానికి ఉన్నతాధి కారులతో సంప్రదింపులు జరిపామని తెలిపారు. వెస్టాండ్ కాలనీ జలమండలి కార్యాలయం నుండి హిమగిరి నగర్ కాలనీ చివరి వరకు నూతన పైప్ లైన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జై మాతా ది యూత్ అసోసియేషన్ సభ్యులు అంకం గోపాల్, ఎం. రోహిత్ రాజ్, జె .యోగేందర్, మహంకాళి కన్నయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి నేల కూలిన ఇల్లు



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)**: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఆదివారం రాత్రి దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ఎం.గోపాల్ ఇల్లు పూర్తిగా కూలి పోయింది. ఇల్లు కూలిపోవడంతో వారంతా నిరాశ్రయులయ్యారు. బాధితుడు మాట్లాడుతూ ఇంటి పైకప్పులు కూలి తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తమను ఆదుకోవాలని నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# అసైన్ భూముల్లో అక్రమ కట్టడాలు

## రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



అక్రమంగా వెలుస్తున్న షెడ్లు..

**మేడ్చల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు,18)**: మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని బండ మాదారం గ్రామం సర్వే నెంబర్ 248లో అసైన్ భూములపై మరోసారి అక్రమ కట్టడాలు వెలుగులోకి వచ్చాయి. గ్రామంలో సుమారు 250 ఎకరాల ప్రభుత్వ అసైన్ భూములు ఉండగా, ఇవి అప్పట్లో రైతులకు సాగు కోసం ప్రభుత్వం కేటాయించింది. ఇటీవల భూముల రేట్లు విపరీతంగా పెరగడంతో కొంతమంది ప్రభావశీలు లు రైతుల వద్ద నుండి 99 సంవత్సరాల లీజు పేరుతో తక్కువ ధరకు భూములు తీసుకుని, అనుమతులు లేకుండా షెడ్లు, ఫామ్ హౌస్‌లు నిర్మిస్తున్నారు. ఆ తర్వాత అధిక ధరలకు ఇతరుల కు విక్రయిస్తూ, కమర్షియల్ ఉపయోగాలకు మలుస్తున్నారు. గతంలో ఫిర్యాదు రావడంతో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాలను కూల్చివేశా రు. అయితే మళ్లీ అదే తంతు పునరావృతమై, కొత్తగా కట్టడాలను పూర్తి చేసి అమ్మకానికి పెట్టినట్లు సమాచారం. ఈ ప్రభుత్వ భూములను రక్షించేందుకు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వివాసాల మధ్యలో ఎస్టిపి ప్లాంట్‌ను ఏర్పాటు చేయవద్దని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

**గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 18)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేకే నగర్ ఫేస్ 2, బృందావన్ కాలనీ, విగ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి నగర్ కాలనీల మధ్యలో ఎస్‌టిపి ప్లాంటును ఏర్పాటు చేయ వద్దని కాలనీవాసులు సోమవారం మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతిప త్రం అందజేశారు.



# రాష్ట్రంలో యూరియా లోటు

## - రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: మంత్రి తుమ్మల




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు,18)**: రాష్ట్రంలో యూరియా సరఫరాపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రం కేటాయింపులు తగ్గడంతో రాష్ట్రంలో ప్రస్తుతం 2.98 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడింద న్నారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇచ్చి, పెద్ద రైతులకు విడతల వారీగా సరఫరా చేయాలని సూచించారు.

అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు అమ్మకాలను అరికట్టాల ని కలెక్టర్లను ఆదేశించారు. రైతులు నానో యూరియా, ఇతర ఎరువులను వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.




# గణపతి నవరాత్రులను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి : నార్సింగి సిఐ హరికృష్ణ రెడ్డి



**గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 18)**: గణపతి నవరాత్రులను నిర్వాహకులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి అన్నారు సోమవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కె.వి.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి అధ్యక్షతన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ పండగ రోజు నుండి నిమర్జనం వరకు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో నిర్వాహకులకు సూచించారు. పండగ ను సంతోషకరమైన వాతావరణంలో జరుపు కోవాలని కోరారు. వినాయక మండప నిర్వాహకులు మండపంలో అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 300 మంది వినాయక మండప నిర్వాహకులు మరియు ఎస్ఐలు నార్సింగి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు కాలువ పూడ్చివేతపై రైతుల విజ్ఞప్తి

- షామీర్పేట మండలంలోని అలియాబాద్ రైతుల ఆందోళన



**షామిర్ పేట,మేజర్ న్యూస్( ఆగస్టు 18):** షామీర్పేట మండలంలోని అలియాబాద్ గ్రామ రైతులు పెద్ద చెరువు కాలువ పూడ్చివేతపై మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదు సమర్పించారు. రైతులు తమ వినతిలో పేర్కొన్నదాని ప్రకారం – గ్రామ రెవెన్యూ పరిధిలో గల షామీర్పేట పెద్ద చెరువు కాలువ ద్వారా వరి, మెట్ట పంటలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నప్పటికీ, ఇటీవల రోడ్డు–భవనముల శాఖ అధికారులు రహదారి విస్తరణ పనుల సందర్భంగా కాలువను పూర్తిగా పూడ్చివేయడంతో పంట పొలాలకు సాగునీరు చేరక రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోంది. అలాగే సెయింట్ జోసెఫ్ స్కూల్ వద్ద చెరువు కాలువను అక్రమంగా మట్టితో పూడ్చివేయడం వలన నీరు పంటలకు చేరకుండా అడ్డంకి ఏర్పడింది. ఇక లాల్‌గడిమలక్‌పేట్ శివారులోని అయిలకుంట కట్టను తొలగించడంతో చిన్న వర్షాలు కురిసినా నీరు నేరుగా చెరువులోకి చేరి, కాలువలు తెగిపడి పంటలకు విపరీత నష్టం జరుగుతోంది.అందువల్ల పెద్ద చెరువు కాలువను తిరిగి పునర్నిర్మించి, అక్రమంగా మూసివేయబడిన భాగాలను తొలగించి రైతాంగానికి సాగునీటి వసతులు కల్పించాలని అలియాబాద్ రైతులు జిల్లా కలెక్టర్ ను కోరారు. వెంటనే కలెక్టర్ మను చౌదరి స్పందిస్తూ, ఆర్ అండ్ బీ ఈఈ,ఇర్రిగేషన్ అధికారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్‌ను కోరిన వారిలో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు సంజీవరెడ్డి రైతుల బాలయ్య, నర్సింలు, రమేష్,ఎన్. నర్సింలు, జి రాజు,కె.నర్సింహ,జి. నర్సింలు,బొమ్మ కిషన్, ఎస్.కృష్ణ,ఎన్. సీను,ఎస్. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూచన్‌పల్లి సంగమేశ్వర ఆలయంలో ఆకరి సోమవారం ప్రత్యేక రుద్రాభిషేకం, పత్రీపూజ

- పూజారినాగలింగం పంతులు.
- ప్రత్యేక పూజలో పాలోగన్న గ్రామస్థులు.

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు18):** మర్పల్లి మండలంలోని భూచన్‌పల్లి గ్రామంలో ఆకరిసోమవారం కావడంతో సంగమేశ్వర స్వామి ఆలయంలో పూజారి మఠంనాగలింగం పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వంచారు. పూజలలో గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారికి,ప్రత్యేకంగా రుద్రాభిషేకం,పత్రీ పూజలు నిర్వయించారు.ఈ ఆలయంలోనిగర్భగుడిలో గల శివలింగం బ్రహ్మసూత్రం కలిగి ఉందనీ శ్రీరాముని కాలం త్రేతాయుగం నాటిదని ని ప్రత్యేక గ్రంథాల వలన తెలిసిందనీ మా పూర్వికులు మాకు తెలిపినట్లు పూజారి నాగలింగం పంతులు తెలిపారు.ఈ ఆలయంలో అభిషేకాలు,హోమాలు, రుద్రాభిషేకం, పత్రీ పూజ,మృత్యంజయహోమం మొదలగు ప్రత్యేక పూజలు చేస్తే భక్తులు కోరిన కోరికలు కొంగు బంగారంలా భక్తుల కోరికలు నెరవేరుతాయనేది ఇక్కడి భక్తు లనమ్మకం,ప్రతి సోమవారం ఇక్కడ స్వామివారికి ప్రత్యేక రుద్రాభిషేకం చేయబడుతుందనీ పూజారి నాగలింగం పంతులు తలెఇపారు.శ్రావణ,కార్తీక మాసంలో మాఘం మాసమందు శివస్వాములు దీక్షలు కూడ ఇక్కడే చేస్తారని నాగలింగం పంతులు తెలిపారు.వ్వరైనా భక్తులు పూజలలో పాల్గోనాలంటే ప్రతిసోమవారం రుద్రాభిషేకంలో పాల్గోనవచ్చుననీ పూజారి తెలిపారు. బూచన్‌పల్లి గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలోఉన్న ఈ ఆలయం గత మూడు తరాలనుడండినాగలింగం స్వామి,వారి నాన్న గారుఅయిన బిచ్చయ్యస్వామి,అనంతరం నాగలింగం స్వామి, వారి కుమారుడు అభిలాష్ స్వాములు గత మూడు తరాలుగా భక్తులకు అందుబాటులోఉంటూ సేవలను అందిస్తూన్నారు.



# రెడ్డి కాలనీ రోడ్డును కాపాడండి.. కబ్జాదారుల చెర నుండి విడిపించండి

- మేడ్చల్ కలెక్టరేట్ - తూముకుంట మున్సిపల్ ముందు ధర్నా
- మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి నాగేష్ యాదవ్ సంఘీభావం



కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 286, 322లోని వెంచర్ రోడ్డును కబ్జా నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయం మరియు మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టరేట్ ఎదుట రెడ్డి కాలనీ వాసులు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ – తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్లు 286, 322లో మొత్తం 133 ప్లాట్లు ఉన్నాయని, అందులో 30 కుటుంబాలు నివాసముంటున్నాయని తెలిపారు. ప్రతి రోజు వినియోగించే రోడ్డును రెండు నెలల క్రితం కందాడి సత్తిరెడ్డి, వెంకట్ రెడ్డి కబ్జా చేసి, కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేశారు. రోడ్డుపై బోరు త్రవ్వి మొక్కలు నాటి, మా కాలనీకి రాకపోకలు లేకుండా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. “నిత్యవసరాలకు వెళ్లడానికే రోడ్డు లేక, తప్పనిసరి పరిస్థితుల్లో పక్క ప్లాట్ల ద్వారా వెళ్తున్నాం” అని వాసులు వాపోయారు. ఈ సమస్యపై పలుమార్లు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, హైడ్రా కమిషనర్ లకు విన్నవించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ధర్నా అనంతరం ప్రజా వాణి, మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని వాసులు డిమాండ్ చేశారు. వారి ఆందోళనకు సంఘీభావంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి నాగేష్ యాదవ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్, రెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ వసంత్‌ను కలిసిన పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి




**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18)**ః వికారాబాద్ జిల్లా దోమ మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రాహ్మణపల్లి రాఘవేంద్ర రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటయ్య,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన పార్టీ సీనియర్ నాయకుడు మాలీస్ శివ కుమార్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)**ః దోమ మండల కేంద్రానికి చెందిన ఇక్కిదస్తయ్య కొన్ని రోజుల ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలీస్ శివ కుమార్ రెడ్డి దోమ స్థానిక కార్యకర్తలతో కలిసి కాచిగూడ సాయికృష్ణ హాస్పిటల్ వెళ్లి వారిని పరామర్శించారు. అతని అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివరెడ్డిపల్లిలో రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 18)**ః

నేడు దోమ మండల పరిధిలోని శివరెడ్డిపల్లి గ్రామంలో రైతు వేదికలో రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) రైతులకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా శాస్త్రవేత్తలతో ముఖాముఖీ కార్యక్రమం ఉదయం 10:00 నుండి 11.30 వరకు ఉంటుంది అన్ని దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు తెలియజేశారు. రైతులందరూ పాల్గొని శాస్త్రవేత్తలు చర్చించే అంశాలుపై మామిడి తోటలకు కొత్త జీవం పునరుద్దరణ విధానంపై వాతావరణ సమాచారం సాంకేతిక వ్యవసాయంలో డ్రోన్ వినియోగించు విధానంపై అవగాహన కలిగిస్తారని మండల వ్యవసాయ అధికారిప్రభాకర్ రావు తెలియజేశారు.

## సిపిఎస్ రద్దు - పాత పెన్షన్ అమలు చేయాలి : పిఆర్టియు టీఎస్




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు 18):** సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పిఆర్టియు టీఎస్ డిమాండ్ చేసింది. సెప్టెంబర్ 1న ఇందిరాపార్కులో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు కలెక్టరేట్ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, పాత పెన్షన్ పునరుద్ధరిం చేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

## సక్రియానాయక్‌కు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి నివాళులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): కడ్తాల్ మండలం వాస్‌దేవ్‌పూర్ గ్రామానికి చెందిన సూర్య రిపోర్టర్ పాత్లావత్ లక్ష్మణ్‌నాయక్, వాస్‌దేవ్‌పూర్ మాజీ సర్పంచ్ పాత్లావత్ నరేందర్‌నాయక్‌ల తండ్రి పాత్లావత్ సక్రియానాయక్ ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నేత, టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ఆదివారం వాస్‌దేవ్‌పూర్ గ్రామానికి చేరుకొని సక్రియానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్‌నాయక్, నరేందర్‌నాయక్, వారి కుటుంబీకులను పరామర్శించారు. సుంకిరెడ్డి వెంట రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ వరలక్ష్మిశ్రీరాములు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

### ఎకానామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టి, స్కావెంజర్ పోస్టుల కోసం ధరాఖాస్తుల ఆహ్వానం

కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు18): మండల పరిధిలోని పులుసుమామిడిలో ఉన్న కేజీబీవి కళాశాలలో ఎకానామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టి కోసం, అలాగే కేజీబీవి హస్టల్ లో స్కావెంజర్ పోస్టుల కోసం అర్హుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారిణి షకీనా నిస్సి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ కళాశాలలో పీజీసీఆర్‌టి ఎకనామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టు కోసం ఎంఎ ఎకనామిక్స్, బి.ఎడ్ చేసిన వారు అర్హులని, జీతం 23వేలు ఉంటుందని, అసక్తి కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఈ నెల 22వ తేదీలోపు కేజీబీవీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. అలాగే కేజీబీవీ హస్టల్‌లో స్కావెంజర్ పోస్టు కోసం 10వ తరగతి చదివిన వారు అర్హులని, జీతం 9750/- ఉంటుందని అసక్తి కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఈ నెల 22వ తేదీలోపు కేజీబీవీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## భగవంతుని నమ్మినవారికి అంత శుభమే

**-హనుమంతుని చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి మంత్రం**

**-త్రిదండి అహోబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అర్చకత్వంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత 6రోజుల నుండి ప్రత్యేకమైన పూజలు నిర్వహించే యాగశాలలో పూర్ణావతితో ముగింపు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా త్రిదండి అహోబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి మాట్లాడుతూ....హనుమంతుని గుడి లేని ఊరు ఉండదని, యువకులంతా హనమంతుని ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణ కోసం, ధర్మ రక్షణ కోసం పనిచేయాలన్నారు.గోమాతను పూజించి రక్షించాలన్నారు. సమాజంలో భగవంతుని నమ్మేవారికి అంతా మంచే జరుగుతుందని, గుడి కట్టింది గొప్ప కాదని, గుడిలో దీపం పెట్టేవారే గొప్పవారు అని, యువకులంతా దేశానికి మంచి చేస్తారని ఆశిస్తున్నానున్నారు. ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు 35పైగా హనుమాన్ మాల ధారణ ధరించి స్వామివారికి సేవలను అందించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్, రాములుగౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, చంద్రయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, మహిళా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిది



బాధిత కుటుంబానికి సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) : మండల కేంద్రానికి చెందిన శ్రీ వల్ల అంజలి భర్త రామకృష్ణ హైదరాబాదులోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొంది కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా అంజలికి 60వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరయ్యాయి. మంజూరైన 60 వేల రూపాయల చెక్కు తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అవాంఛ నరసింహ రాజు రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవంచ నరసింహ రాజు రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యబద్రతకు ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, తుమ్మ నరసింహ, బోల్ల యాదగిరి, మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్, అరిఫ్, కుమ్మరి ఆంజనేయులు, పురుషోత్తం, పోతుగంటి సురేష్ , అశ్వ ప్రహ్లాద్, సుదర్శన్, రామస్వామి, శ్రీను, వెంకటేష్ , పోతుగంటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి నాయకుల పరమార్శ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) : మండల పరిదిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన వేపూరి లక్ష్మమ్మ వృద్ధాప్యంతో మృతి చెందడం జరిగింది. లక్ష్మమ్మ మృతి విషయం తెలుసుకున్న చౌదర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఎంపిటిసి మాడుగుల రామస్వామి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాదిత కుటుంబాన్ని పరమార్శించి మృతురాలికి నివాళులర్పించారు. లక్ష్మమ్మ మృతి విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు మృతురాలి దహన సంస్కారాలకు తన ట్రస్ట ద్వార 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేవారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీను, మల్లయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.

## ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం నిలవదు

**ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్**



తలకండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి పరిపాలన రైతులకు గుదిబండగా మారిందని ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పినట్టు ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలవదు అనే నినాదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిజమేనని నిరూపించుకుంటుందని అన్నారు. మండల కేంద్రాలో సామవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా, ఎరువు అందిచనటువంటి ప్రభుత్వం రైతులను ఏ విధంగా కాపాడుకుంటుంది అని గత కెసిఆర్ ప్రభుత్వమే బాగుండేదని రైతులు కోరుకుంటున్నారని రమేష్ నాయక్ తెలిపారు. యూరియా బస్తాలకు, మందు బస్తాలకు గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మళ్లీ వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కరువు పాలన అంటూ రైతులు మాట్లాడుకుంటున్నారని ఆయన తెలిపారు. యూరియా బస్తాలకు, మందు బస్తాలకు లైన్లో చెప్పులు పెట్టి తూవాలలు పెట్టి గోన సంచులు పెట్టి లైన్లో నిలబడ్డ రోజులు మళ్ళీ వచ్చాయని సకాలంలో రైతులకు యూరియా అందించకపోతే రైతులతో కలిసి ధర్నా చేస్తామని రమేష్ నాయక్ హెచ్చరించారు.

## కులవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి పాపన్నగౌడ్

**-బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్నకు నివాళి**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) ః కులవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ అని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ కార్యవర్గ సభ్యులు వెంకట్‌రాంరెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి సందర్భంగా సోమవారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్, శర్వలింగం, నాగరాజుగౌడ్, జయశంకర్‌గౌడ్, వెంకటేష్, జయసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, సందీప్‌గౌడ్, కృష్ణయాదవ్, కిరణ్‌గౌడ్, రాఘువేందర్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### గౌడ కుల హక్కుల పరిరక్షణ జిల్లా కార్యదర్శిగా ముకుందంగౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) ఃగౌడ కుల హక్కుల పరిరక్షణ జిల్లా కార్యదర్శిగా ముకుందంగౌడ్ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గౌడ కులస్తులంతా ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. అనంతరం మండల అధ్యక్షులుగా బొబ్బిలి కుమార్‌గౌడ్, యూత్ అధ్యక్షులుగా అలిమేల శేఖర్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

## వ్యాపారులు, ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

**-మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రమోద్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18) ః వ్యాపారులు, ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రమోద్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ అధికారులు పలు దుకాణాలు, హోటళ్లను తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నట్లు గుర్తించి రూ.12వేలు జరిమానా విధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్లాస్టిక్ వాడడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రజలు పర్యావరణాన్ని కాపాడేందుకు జూట్ సంచులు, వస్త్ర సంచులు వాడాలని సూచించారు. వ్యాపారులు ప్లాస్టిక్ వాడితే జరిమాన విధించడంతో పాటు లైసెన్స్‌లు రద్దు చేస్తామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడం మనందరి బాధ్యత అని తెలిపారు.

# ఆధార్ ఆధారిత హాజరు విధానానికి వ్యతిరేకంగా... జిల్లా టీఎన్‌జీఓ సంఘం






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా టీఎన్‌జీఓ సంఘం ఆధార్ ఆధారిత హాజరు విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు బి. రవి ప్రకాశ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందిపై ఇప్పటికే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఎంట్రీలు, ఫీల్డ్ వర్క్ వంటి విధులతో విపరీతమైన ఒత్తిడి ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ఆధార్ ఆధారిత హాజరు విధానం అమలు చేయడం వల్ల వారి పనితీరు, ప్రజలకు అందించే సేవలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ బిల్లులు, పీఆర్‌సీ అమలుపై తమ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కఠిన నిర్ణయాలు తీసుకోనుందని తెలిపారు. ఉద్యోగుల అభివృద్ధి, సమాజ హితానికి అవసరమైన చర్యలపై సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భరత్‌కుమార్, వెటర్నరీ జిల్లా ఫోరమ్ అధ్యక్షుడు రవీప్రకాశ్ గౌడ్, కార్యదర్శి విలాసిని, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ కార్యదర్శి కమల్ దాస్, మెద్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు నజీమా, కార్యదర్శి సత్యజ్యోతి, మల్కాజిగిరి యూనిట్ కార్యదర్శి అరుణ, కలెక్టర్ యూనిట్ అధ్యక్షులు కార్తీక్, జేమ్స్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తున ఎండు గంజాయి అక్రమ రవాణ చేస్తున్న వ్యక్తి రిమాండ్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18) :** గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేయగా మరో నిందితుడు పరారయ్యాడు. ఎక్సైజ్ సీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం. ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధి చర్లపల్లిలో సోమవారం వాహనాలు తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదస్థితిలో వస్తున్న బైక్(టీఎస్ 07 జెఎం 8639)ను అపి సోదా చేస్తుండగా బైక్ వెనుకాల కుర్చున్న అబ్దుల్ ముజీబ్ వ్యక్తి పరారయ్యాడు. డ్రైవింగ్ చేస్తున్న కిషోర్‌ను అదుపులోకి తీసుకోని అతని బ్యాగ్ ను స్వాధీనం చేసుకోని తనిఖీ చేయగా అందులో 5 కిలోల గంజాయి పట్టుపడింది. కిషోర్ మాలిక్‌ను అదుపులోకి తీసుకోని విచారించగా ఒడిస్సా నుంచి గంజాయి తీసుకోని చర్లపల్లి పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిపాడు. ఈ మేరకు కిషోర్ మాలిక్ ను రిమాండ్ తరలించి 5 కిలోల గంజాయితో పాటు బైక్ ను స్వాదీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న అజీజ్ ముజీబ్‌ను త్వరలో అరెస్టు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు.

# టెంపుల్స్‌ను సందర్శించిన చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి



శ్రావణ మాస వేడుకల్లో పాల్గొన్న పట్నం

## ఉదయం నుండి సాయంత్రం వరకు బిజీ బిజీగా పట్నం

**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 18)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి సోమవారం నాడు తాండూరు నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలలో గల పలు దేవాలయాలను సందర్శించారు. శ్రావణ మాసం ముగింపు సందర్భంగా వివిధ టెంపుల్స్ ను సందర్శించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు తదితరులతో కలిసి సందర్శించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయన వివిధ కార్యక్రమాలల్లో పాల్గొని బిజీ బిజీ గా గడిపారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా ఆయన అన్నీ టెంపుల్స్ ను సందర్శించారు ముందుగా బషీరాబాద్ మండలం లోని ఏకంబారి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. తాండూరు టౌన్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పాపన్న గౌడ్ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తాండూరు మండలం లోని జీన్ గుర్తి గ్రామం దగ్గర ఉన్న రామలింగేశ్వర స్వామి 42వ వార్షికోత్సవం లో పాల్గొన్నారు. ఇక్కడ ప్రత్యేక పూజలు చేశారు అలాగే పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామ సమీపంలోనీ అడవి ప్రాంతంలో ఉన్న అంబురామేశ్వర స్వామి జాతర వేడుకల్లో పాల్గొని, స్వామి వారికి పూజలు చేశారు వివిధ ప్రైవేట్ కార్యక్రమలల్లో కూడా చీఫ్ విఫ్ పట్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణం పురుషోత్తం రావు, దార సింగ్. ఉత్తమ్ చందు,రవీందర్, రఘు, కేశవ్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 18):** ఘట్‌కేసర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చౌరస్తాలో ఘట్‌కేసర్ గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ లు,ఆయా పార్టీల అధ్యక్షులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సర్వాయి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# భారీ వర్షాలకు జనజీవనం స్తంభనం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):** ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలు మేడ్చల్ పరిసరాల్లో జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమైపోయి, రహదారులపై వరద నీరు ముంచెత్తింది.ప్రధానంగా లింగాపూర్ గ్రామం వాగు ఉప్పొంగి ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో, గ్రామ మాజీ సర్పంచ్ సంజీవయ్య, మేడ్చల్ ఎస్సై అనిత ఆధ్వర్యంలో భారీ గేట్లు ఏర్పాటు చేసి వాహనాలను ప్రత్యామ్నాయ మార్గం గుండా మళ్లించారు. ఇదే విధంగా రైలాపూర్-గౌడవెల్లి మార్గంలో కల్వర్టు పై నుండి నీరు ప్రవహించడం రాకపోకలకు అంతరాయం కలిగించింది. పలుచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి.

నూతనకల్ గ్రామంలోని పెద్ద చెరువు కింద వరద నీరు పంట పొలాల్లోకి చేరి రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

చెరువులు, కుంటలు, కాలువలు పొంగి పొర్లుతుండటంతో గ్రామాల్లో ముంపు సమస్యలు తలెత్తాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రభుత్వ అధికారులు, విపత్తు నిర్వహణ సిబ్బంది, రెవెన్యూ అధికారులు అందుబాటులో లేకపోవడంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




# జ్యోతి రిహాబిలిటేషన్ సెంటర్‌లో హత్య

## - కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

**కీసర,మేజర్ న్యూస్ ఆగస్టు 18):** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం ఎస్.వి.నగర్‌లో జ్యోతి రిహాబిలిటేషన్ సెంటర్‌లో దారుణ హత్య జరిగింది. ఈ ఘటనతో స్థానికుల్లో భయాందోళనలు చెలరేగాయి.మృతుడు బైరగోని కృష్ణ గౌడ్ (50), తండ్రి: చంద్రయ్య. ఆయన ఏడాది క్రితం ఆ సెంటర్‌లో చేరాడు. ఆగస్టు 17వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో, కృష్ణ గౌడ్, రాజశేఖర్ అనే వ్యక్తి మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది.

దీంతో రెండో అంతస్తు ఇన్‌ఛార్జి ఖయ్యూమ్, కృష్ణ గౌడ్‌ను మూడో అంతస్తుకెళ్లి, ఇనుప గ్రిల్ కిటికీకి కట్టి, ఛాతిపై చెయ్యితో తీవ్రంగా కొట్టాడు. అనంతరం మరోవ్యక్తి స్వామి సహకారంతో బెల్ట్‌తో కూడా విచక్షణారహితంగా దాడి చేశాడు.దాడి తీవ్రతకు కృష్ణ గౌడ్ అపస్మారక స్థితిలోకి వెళ్లి, అర్ధరాత్రి మరణించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని కీసర ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.

# సదా మీ సేవలో...! వినాయక పండగ మీకు – హడావుడి మాకు

▶▶ వినాయక మండపాలకు జియోట్యాగింగ్

▶▶ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

▶▶ షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 18): పోలీసులు ప్రజలకు సేవలందించడానికి ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటారని, ప్రజలు శాంతియుతంగా జీవనం గడిపేందుకు సదా వారి సేవలో పోలీసులు నిమగ్నమవుతారని షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో రానున్న వినాయక చవితి, మిలాద్ ఉన్‌నబి పండగల నేపథ్యంలో పట్టణ సిఐ విజయ్‌కుమార్ ఆద్వర్యంలో శాంతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏసిపి లక్ష్మినారాయణ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఏసిపి లక్ష్మినారాయణ వినాయక చవితి, మిలాద్‌ఉన్‌నబి పండగల సమయంలో ప్రజలకు పలు సూచనలు చేశారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పని సరిగా పోలీసులు పంపే లింక్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దీంతో మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు వాటిని జిపిఎస్ ద్వారా జియోట్యాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. పండగల వేళ ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని మన పండగ సమాజంలో ఇతరులకు ఇబ్బందిగా మారకుండా చూసుకోవాలని సూచించారు. షాద్‌నగర్ ప్రాంతంలో కులమతాలకు అతీతంగా పండగలు నిర్వహించుకుంటూ కుటుంబ సభ్యుల మాదిరిగా అందరూ కలసి మెలసి జీవిస్తారన్నారు. ఈ ప్రాంతంలో స్థానికులే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉండటంతో పండుగ సమయాల్లో కొంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద పోలీసు పహారా ఉంటుందని, పాయింట్ బుక్‌లు ఏర్పాటు చేసి రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. వినాయక చవితి పండగ వేడుకలు పూర్తయ్యే వరకు జీరో క్రైమ్ రేట్ ఉండే విదంగా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద అర్ధరాత్రుల వరకు భారీ సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా పక్కవారికి ఇబ్బంది కలుగుతుందని, ఆసమయంలో 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదులు అందుతాయన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే అక్కడికి చేరుకుని పోలీసులు వారించడం జరుగుతుందని ఇదంతా శాంతి పరిరక్షణలో బాగమేననే విషయాన్ని మండపాల నిర్వాహకులు గ్రహించాలన్నారు. ఈ నెల 27న వినాయక చవితి పండగ వేళ మండపాలు ఏర్పాటు చేసే వారు ప్రతి ఒక్కరు జాగ్ర త్తగా ఉత్సవాలు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన వేడుకల్లో నిర్వాహకులు మద్యం తాగిన వారికి వాహనాల డ్రైవింగ్ బాధ్యత అప్పజెప్పకుండా చూసుకోవాలన్నారు. అదే విదంగా డిజే సౌండ్‌లకు అనుమతి లేదన్నారు. డిజేల ద్వారా వయసు పైబడిన వారితో పాటు అనారోగ్యంగా ఉన్నవారికి గుండె పోటు వచ్చే అవకాశం ఉందని ఈ విషయంలో యువకులు స్వచ్చందంగా వారి ఆలోచనలను విరరమించుకోవాలని తెలిపారు. వినాయక విగ్రహాలను కొనుగోలు చేసే సమయంలో అతి బారీ పొడవైన విగ్రహాల కొనుగోలు ద్వారా నిమజ్జనం సమయంలో అందరికీ ఇబ్బందిగా ఉంటుంద న్నారు. విగ్రహాల ఎత్తు ఎక్కువగా ఉండటంతో విద్యుత్ తీగలకు తగిలే అవకాశం ఉంటుందని మండపాల నిర్వాహకులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. లక్షల రూపాయలను ఖర్చు చేసుకుని ఏర్పాటు చేసుకునే వినాయక మండపాల వద్ద బాధ్యతగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి – బండారి రమేశ్

వినాయక చవితి పండగ పురస్కరించుకుని పండగ నాటి నుండి నిమజ్జనాల వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బండారు రమేశ్ కోరారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు మండపాల నిర్వాహకుల నుండి దరఖాస్తులు తీసుకుని వారికి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటుగా అక్కడే ప్రమాదం జరగకుండా ఫ్యూజును ఏర్పాటు చేసి ఇవ్వాలన్నారు. అదేవిదంగా మున్సిపల్ పరిధిలో రోడ్ల గుంతలు పడి ఉండటంతో నిమజ్జనాల్లో అపశృతి చోటుచేసుకోకుండా మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, గణేశ్ ఉత్సవ కమిటీ గౌరవ అద్యక్షుడు అందె బాబయ్య, సీనియర్ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్త, సీనియర్ న్యాయవాది మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సునీత, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వాసు, ఫైర్ అధికారి నాగరాజు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, నాయకులు ఇబ్రాహిం, చెట్ల వెంకటేశ్, అబ్దుల్ రబ్బాని, గౌస్, కానుగు అనంతయ్య, ఎస్ఐ సుశీల, శరత్, ప్రణయ్, శ్రీకాంత్, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# బండ్లగూడలో కిడ్నాప్... జల్‌పల్లిలో నిర్బంధం

★కిడ్నాపర్ల నుంచి వ్యక్తిని కాపాడిన పోలీసులు







జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18): మీ ఇల్లు అద్దెకు ఇచ్చి మీరు ఎక్కడో ఉంటున్నారా... మీ ఇంట్లో ఎవరు ఉంటున్నారో మీకు తెలుసా. ఎందుకంటే, మీ ఇంట్లో ఉంటున్నది దొంగల, లేక కిడ్నాపర్ల. అద్దెకు ఉంటున్న వారి వివరాలు తెలుసుకోకుండా ఇల్లు అద్దెకిస్తే అంతే...వివరాల్లోకి వెళ్తే... జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఓ వ్యక్తి తన ఇంటిని ట్రాన్స్ జెండర్లకు అద్దెకు ఇచ్చి తాను ఎక్కడో దూర ప్రాంతంలో నివాసముంటున్నాడు. కానీ ఆ ఇంట్లో ఉన్న ట్రాన్స్ జెండర్ల తో పరిచయం ఉన్న వ్యక్తులు ఆ ఇంటికి వచ్చి గంజాయి, మత్తు పదార్థాలు వాడుతూ, కిడ్నాప్ లకు పాల్పడుతున్నారు. కొంతమంది గంజాయి వాడుతున్న రౌడీ షీటర్లు బండ్లగూడలో కిడ్నాప్ చేసిన వ్యక్తిని జల్ పల్లి శ్రీరామ కాలనీలో నివాసముంటున్న ట్రాన్స్ జెండర్ల ఇంటిలో నిర్బంధించి బ్లాక్ మెయిలింగ్ కి పాల్పడ్డారు. బండ్లగూడ గౌస్ నగర్ లో నివాసముంటున్న షేక్ పాషాను, షేక్ అమీర్, మొహమ్మద్ ఒమర్ గ్యాంగ్ చాకుతో బెదిరించి అతనిని కిడ్నాప్ చేశారు. కిడ్నాప్ చేసిన వ్యక్తిని రాత్రింబవళ్లు వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి తీసుకువచ్చి ట్రాన్స్ జెండర్లు నివాసముంటున్న ఇంట్లో నిర్బంధించి, అతని కుటుంబ సభ్యుల వద్ద డబ్బులు డిమాండ్ చేశారు. ఇదివరకే షేక్ పాషా మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న బండ్లగూడ పోలీసులు, కిడ్నాపర్ల ముఠా నెంబర్ ని ట్రేస్ చేసి, కిడ్నాపర్ల ముఠాను పట్టుకున్నారు. శ్రీరామ కాలనీలో ట్రాన్స్ జెండర్ల నివాసంలో నిర్బంధించిన వ్యక్తికి విముక్తి కలిగించి, కిడ్నాపర్లను అదుపులోకి తీసుకున్నారు. దీంతో అప్పటి వరకు ఎలాంటి సమాచారం తెలియని, శ్రీరామ కాలనీ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. అసలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో పడ్డారు. శ్రీరామ కాలనీలో ఇంత దారుణమైన పరిస్థితి నెలకొంద అని ఆశ్చర్యపోయారు. వీటంతటికి కారణం శ్రీరామ కాలనీలో విచ్చలివిడిగా గంజాయి విక్రయం జరుగుతుందని, వాటిని సేవించిన యువకులు చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని, అక్కడి విషయం తెలుసుకున్న స్థానికులు అన్నారు. దాంతో పాటు కొంతమంది తమ ఇంటిని అద్దెకిచ్చి, వారు మాత్రం ఏక్కడో దూర ప్రాంతంలో నివాసం ఉంటున్నారని, అద్దెకు ఉంటున్న వారి వివరాలు సేకరించకుండానే గుర్తుతెలియని వ్యక్తులకు అద్దెకు ఇస్తున్నందుకే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంత యువకులు ఎక్కువగా మద్యం కంటే గంజాయిని ఎక్కువగా వాడుతున్నారని, పోలీస్ అధికారులు శ్రీరామ కాలనీలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను పసిగట్టి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

## గణేష్ ఆగమాన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో సోమవారం గణేష్ ఆగమాన్ కార్యక్రమాన్ని కాలనీ ప్రజలు ఎంతో వైభవంగా నిర్వహించారు. గణనాథున్నీ తయారు దారు నుంచి మండపానికి స్వాగతం పలుకుతూ మండపాల కమిటీ సభ్యులు నృత్యాలతో ఆట పాటలతో, భక్తి పారవశ్యంతో ఎంతో వైభవంగా గణేష్ ఆగమాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బహుజన ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న గౌడ్

★మామిడిపల్లిలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):గోల్కొండ కోటలో జెండా ఎగరవేసిన బహుజన ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న గౌడ్ అని మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు లాల్ సతీష్ గౌడ్, ఇరంకి విశ్వనాథ్ గౌడ్ లు అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని, బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామంలో సోమవారం సార్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సామాన్య కల్లుగీత కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ ఆనాటి మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాన్ని ఎదిరించి, భూస్వాముల దోపిడి, దౌర్జన్యాలను వ్యతిరేకించి,ప్రజలను సమీకరించుకొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని పాలన కొనసాగించిన వీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి రాజు గౌడ్, లాల్ జగదీష్ గౌడ్, ఇసంపల్లి అనిల్ గౌడ్, ఈరంకి వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షేర్ సింగ్ యోగి జన్మదిన వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 18):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ బిజెపి కార్యకర్త షేర్ సింగ్ యోగి జన్మదిన వేడుకలను ఆదివారం అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేర్ సింగ్ యోగి కి స్థానిక ప్రజలు, పలువురు నాయకులు, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బోనాల పండుగ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 18) పట్టణ కేంద్రంలో సోమవారం బోనాల పండుగను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించిన బోనంకుండలను మహిళలు, తలపై పెట్టుకుని ఊరేగింపుగా గ్రామ దేవత పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు, మొక్కులు చెల్లించుకుని నైవేద్యాన్ని సమర్పించారు. వేడుకల్లో సంఘం నాయకులు కాలే మల్లయ్య, చెన్నకేశవులు, ఏనుముల్ల రమేష్, దేవేందర్, యాదగిరి, వడ్డెమోని శివకుమార్, కాలే శివ, ప్రకాష్, చెన్నకేశవులు, కుమార్, లండం శేఖర్, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..

## నివాళులు అర్పించిన గౌడ సంఘం నాయకులు



**యాలాల మేజర్ న్యూస్: (ఆగస్టు18)** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో బడుగు,బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ... బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగా రిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణ మన్నా రు. సామాజిక,రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు నారాయణ గౌడ్,రమేష్ గౌడ్, బాలకృష్ణ గౌడ్,బస్వరాజ్ గౌడ్, రవి గౌడ్,శేఖర్ గౌడ్,పృథ్వి రాజ్ గౌడ్,దస్తయ్య గౌడ్, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి



**కీసర, మేజర్ న్యూస్:**కీసర, రాంపల్లి, చిర్యాల్ గ్రామాల్లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కీసరలో అమరవీరుల స్థూపం వద్ద, చిర్యాల్ గాంధీ విగ్రహం వద్ద, రాంపల్లి సర్దార్ పాపన్న విగ్రహం వద్ద గౌడ సంఘం నేతలు, వివిధ పార్టీల నేతలు సర్దార్ పాపన్నకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. పీడిత జనుల కోసం, ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని అర్పించిన మహాయోధుడు ఆయన. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం గర్వకారణం. సామాజిక, రాజకీయ సమానత కోసం ఆయన చేసిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల గౌడ సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# రామలింగేశ్వర స్వామి42 వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

## తెలంగాణ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి





**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ ఆగస్టు 18:** శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో నెల రోజులపాటు ఉపవాసా లతో ఉండి భక్తి శ్రద్ధ లతో శివపార్వతులకు రామలింగ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు సోమవారం తాండూరు మండల పరిధిలోని జినుగుర్తి గ్రామము చివరలో వెలసిన శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి 42వ వార్షికోత్సవం పండగన్ కరంచంద్, మోహన్ దాస్, ఉత్తమ్ చంద్, జగదంబ అనంతయ్య, రఘు కిషోర్ కుటుంబ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహ ర్ రెడ్డి, తెలంగాణ చీప్ వీపు మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, రాంలింగ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ గౌడ్, కేశవరావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, విట్టల్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.





# హర హర శంభో శంకర

## – భక్తులతో కిట కిట లాడిన అంబురామేశ్వర జాతర...





**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 17):** శంభో శంకర హర హర మహదేవ అంటు శ్రాణ మాసం చివరి సోమవారం శివాలయా లు భక్తులతో కిట కిట లాడాయి. సోమవారం ఉదయం ఆరు గంటల నుండే భక్తులు దేవాలయాల దర్శనాకలు వద్ద బారులు తీరారు. పెద్దేముల్ మండల తట్టెపల్లి అంబురామే శ్వర జాతర వద్ద నెల రోజు నుండి ఉపవాస దీక్షతో ఉన్న భక్తులు పూజలు, అభిషేకాలు చేసి ఉపవాస దీక్షలు ముగించారు. ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్రెడ్డి , తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ ఆలయకమిటి సభ్యులు వారికి శాలువాలతో సన్మానం చేశారు. దేవాలయాల వద్ద ఏలాంటి సంఘటనలు జరుగకుండా పెద్దేముల్ ఎస్ వేణుకుమార్ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర భక్తులతో పాటు కర్ణాటక రాష్ట్ర శాదీపూర్, కుంచారం సేడేం ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని, ఆలయ దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు చేస్తారు. అంబురామేశ్వర దేవాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహ శివుడి విగ్రహన్ని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు..



# అన్నదానం కోసం పది వేలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేత గడ్డల రవీందర్

- అన్నదానం మహా గొప్పది
- రవీందర్ వెల్లడి



**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 18)** తాండూరుకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డల రవీందర్ అన్నదానం కార్యక్రమం చేయడం కోసం పది వేల రూపాయలు అందజేశారు. తాండూరు టౌన్‌లోని ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి నివాసంలో సోమవారం నాడు డబ్బులు ఇచ్చారు. నెహ్రూ గంజ్ లోని ఎల్లమ్మ అమ్మవారి గుడి దగ్గర శ్రావణ మాస భజన సమాప్తి సందర్భంగా ఎల్లమ్మ గుడి కమిటీ ప్రతినిధులు అడిగిన మేరకు గడ్డల రవీందర్ వెంటనే పది వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేశవ్, పట్నం పి ఆర్. ఓ. అంజిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో పి. గ్యామా




**దోమ,మేజర్ న్యూస్:** సోమవారం నాడు దోమ మండల పరిధిలో నిరాకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ పి.గ్యామా సందర్శించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బియ్యం, వంట సామాగ్రి, కూరగాయలు పరిశీలించారు,విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు తెలియజేశారు. పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన కూరగాయలు వాడాలని, మెనూ ప్రకారం వారం లో 3 సార్లు గుడ్లు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లోప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, క్రాంతి కుమార్, చెన్నయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రేవ్ యార్డ్ కమిటీలు త్వరగా ప్రకటించాలినీ డిమాండ్... జెరూసలేం మత్తయ్య

★సత్వరమే తగిన నిధులు కేటాయించి వినియోగానికి క్రైస్తవ సమాజానికి అందజేయాలి ★ప్రభుత్వం క్రైస్తవ సమాధుల స్థలాలకు కమిటీలను ప్రకటించి, వినియోగానికి అప్పగించాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 18): మహేశ్వరం తాసిల్దార్ గ్రేవ్ యార్డ్ కమిటీ సభ్యులను ఎంపిక చేయడంలో నిర్లక్ష్యం చేస్తూ పాస్టర్లను వివిధ పార్టీల వారీగా ఉన్నారని వివక్ష చూపుతున్న విధానాన్ని స్థానికంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి, ప్రభుత్వ ఇన్చార్జి కె.ఎల్.ఆర్ అధికారులపై ఒత్తిడి తెచ్చి గ్రేవ్ యార్డ్ కమిటీలు త్వరగా ప్రకటించాలని క్రిస్టియన్ పొలిటికల్ లీడర్ ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘ సమాఖ్య అధ్యక్షులు జెరూసలేం మత్తయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వం క్రైస్తవ సమాధుల స్థలాలకు గ్రేవ్ యార్డ్ కమిటీలను ప్రకటించి వినియోగానికి అప్పగించాలని ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘ సమాఖ్య అధ్యక్షులు జెరూసలేం మత్తయ్య నేతృతంలో బాలాపూర్ బాలారెడ్డి సమీపంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా పరిధిలోని దాదాపు నాలుగు మండలాలలో ఇబ్రహీంపట్నం లోని ఖిల్సా గ్రామంలో 5 ఎకరాలు, మహేశ్వరం లోని గంగారం గ్రామంలో 10 ఎకరాలు, ఫరూఖ్ నగర్ లోని చౌలపల్లి గ్రామంలో మూడెకరాలు, కొత్తూరు లోని కొడిచర్ల గ్రామంలో రెండు ఎకరాలు, చొప్పున 6సం.. ల క్రితం గత ప్రభుత్వం క్రైస్తవ సమాధులకు ప్రభుత్వ భూమిని కేటాయించి, అట్టి భూములలో సమాధుల పెట్టడానికి తగిన ఏర్పాట్లు, నిర్వాహణకు కమిటీలను ఏర్పాటు చేయలేదనీ పేర్కొన్నారు. అట్టి భూములను వినియోగించుకోలేక క్రైస్తవులు తీవ్ర ఇబ్బందులకు గురౌవుతున్నారు. కరోనా మహమారి మరణాల సమయంలో గ్రేటర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రైస్తవ మృద్దేవాల కొరకు బాలాపూర్లోని బడంగ్ పేట్ కార్పొరేషన్ కుర్మల్ గూడలో రెండు ఎకరాల భూమిని అత్యవసర తాత్కాలికంగా కేటాయించారు. అప్పటి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ రెండు నెలలోపునే ప్రొసిడింగ్ ఇచ్చి, తిరిగి రద్దుచేసి కరోనా విపత్తు ముగియక క్రైస్తవులకు స్థలం దొరకని దుస్థితి కల్పించారు. కానీ హైకోర్టు స్టే ఆర్డర్ తో నేటికీ గ్రేటర్ పరిధిలోని సాధారణ క్రైస్తవ సమాధులను కూడా ఇక్కడే పాతి పెడుతూ పరిసర ప్రాంతాల వారికి వినియోగిస్తున్నారు. ఆ స్థలం పూర్తిగా నిండిపోయి తీవ్ర అసౌకర్యంగా ఉన్నదినీ ఆనాటి తాసిల్దారును మరొక ఎకరం భూమి అదనంగా కేటాయించాలని, బాలాపూర్ ఎమ్మార్వో ను కోరగా కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్నదని తిరస్కరిస్తూ చెప్పారన్నారు. ఇప్పుడైనా ప్రభుత్వం కేటాయించిన నాలుగు మండలాలలో అధికారికంగా గ్రేవ్ యార్డులు కమిటీలను నిజమైన పాస్టర్లు క్రైస్తవ నాయకులతో స్థానిక ఎమ్మార్వోలతో ఎంపిక చేసి సత్వరమే తగిన నిధులు కేటాయించి వినియోగానికి క్రైస్తవ సమాజానికి అందజేయాలని, క్రైస్తవ సంఘాల సమాఖ్య తరపున క్రిస్టియన్ పొలిటికల్ లీడర్ ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘ సమాఖ్య అధ్యక్షులు జేరూసలాం మత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి ప్రస్తుత నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి లతోపాటు రెవిన్యూ, మైనార్టీ,వెల్ ఫేర్ అధికారులపై ఒత్తిడి తెచ్చి గ్రేవ్ యార్డ్ కమిటీలు త్వరగా ప్రకటించాలని మత్తయ్య కోరారు.

# ఘనంగా గంప జాతర

–వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు



చేవెళ్ల, మేజర్న్యూస్ (ఆగస్టు 18) చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గంప జాతర పండుగను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకి సేవలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతియేటా ఆషాడమాసంలో గంప జాతర పండుగను నిర్వహించడం అనవాయితీగా జరుగుతుందని దేవాలయ పూజారులు వామనాచార్యులు, కన్నా తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 19) కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే కరెంటు కృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో 5వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని హైదరాబాద్, శ్రీశైలం రహదారి, రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కిష్టారెడ్డి పోరాట పట్టిన చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వ పరంగా రావలసిన పెండింగ్ పనులన్నిటిని ఆయన హయాంలోని పూర్తి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నిరంజన్ గౌడ్, వెంకటేష్ ,శివకుమార్, యాదయ్య రమేష్ నాయక్ ,కుద్దూస్ ,మణిపాల్, మల్లేష్, రవుఫ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 18) : తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శమని కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజి గౌడ్ అన్నారు. సోమవారం పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పట్టణంలోని కాటమేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి గౌడ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరిక వ్యవస్థలో జమిందార్, జాగిర్ధర్ ఆగడాలను సహించలేక ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన యోధుడు పాపన్న గౌడ్ అని ఆయన కొనియాడారు. బహుజనులను ఏకం చేసి మొగల్ చక్రవర్తి, ఔరంగాజేబులను, పరిగెత్తించి గోల్కొండ కిల్లాను పాలించిన సాహస వీరుడు పాపన్న గౌడ్ అని ఆయన చెప్పారు .నేటి యువత పట్టుదలతో కష్టపడి పని చేస్తే ఏదైనా సాధించవచ్చని, పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడిగ నీల్చారన్నారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నాయకుడు పాపన్న గౌడ్ అని, అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణలో జన్మించడం ప్రతి ఒక్కరికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకు ఉపాధ్యక్షుడు గంగ రవీందర్ గౌడ్, మండల అధ్యక్షుడు చుక్క నిరంజన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గజ్జ వెంకటయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు బాలకృష్ణ, దుసకంటి యాదయ్య, అల్లాజి గౌడ్, నిరంజన్ గౌడ్, సతీష్ గౌడ్, నరసింహా గౌడ్ యువ నాయకులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉద్యోగులు ప్రజల మన్ననలను పొందాలి : ఎస్సై వెంకటేష్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 18) : విధి నిర్వహణలో ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వర్తించి, ప్రజల మన్ననలను పొందాలని ఎస్సై వెంకటేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ శంషాబాద్ ఆర్.జి ఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో బదిలీపై వెళ్తున్న భాస్కర్ కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొంది ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆయనను పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై రామ్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, మహిళా కానిస్టేబుల్, సిబ్బంది ఉన్నారు.

## అణగారిన వర్గాల గళమై... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 18): దేశంలో సామాజిక న్యాయం, ధర్మం కోసం అడుగడుగునా పోరాడిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో ఆ వీరుడి విగ్రహానికి శంకుస్థాపన చేసినందుకు మీర్ పేట్ కార్పొరేషన్ మాజీ సర్పంచ్ పాండు గౌడు హర్షం వ్యక్తం చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందనా చెరువు కట్టపై ఉన్న ఆ మహావీరుని ప్రతిమకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అణగారిన వర్గాల గళమై,న్యాయానికి ప్రతీకగా నిలిచిన ఆ వీరుడి విగ్రహం కు సెక్రటేరియట్ ఎదుట శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క లతో మంత్రులకు, ప్రముఖులకు మనస్పూర్తిగా గౌడ సంఘ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇది కేవలం ఒక విగ్రహం కాదు,ఇది ఒక సామాజిక విప్లవ చిహ్నం, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి...ధర్మానికి నిలువెత్తు ప్రతిమ అని ప్రముఖులు పేర్కొన్నారని ఈ సందర్భంగా పాండు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తరతరాలకు మార్గదర్శక జ్యోతి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండు గౌడ్, గౌడ్స్ సంఘం సభ్యులు పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శేరీల మైసమ్మ దేవత బోనాలు





కొందుర్గ్గు, మేజర్ న్యూస్(ఆగస్టు18): కొందుర్గ్గు మండల కేంద్రంలో సోమవారం శేరీల మైసమ్మ దేవత బోనాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం శివారులో ఉన్న శేరీల మైసమ్మ దేవాలయాన్ని మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం బోనాలతో మహిళలు పురవీధుల గుండా ఉరేగింపుగా బయలుదేరారు. బోనాల ఉరేగింపులో శివసత్తుల పూనకాలు, పోతురాజులు, యువకులు నృత్యాలు చేశారు. బోనాలతో శేరీల మైసమ్మ దేవాలయానికి చేరుకున్న మహిళలు, ప్రదిక్షలు చేసి, అమ్మవారికి నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నా, మహిళలు మైసమ్మ దేవాలయానికి వచ్చి బోనాలు చేయని వారు నైవేధ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఉరేగింపుకు ముందుగా కొంత మంది బండ్లతో దేవాలయం చుట్టూ శకటోత్సవం నిర్వహించారు. మరి కొంత మంది తమ వాహనాలతో అమ్మవారి దేవాలయం చుట్టూ ప్రదిక్షణలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. షాద్నగర్–పరిగి రహదారి పక్కనే దేవాలయం ఉండడంతో, పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, వివిధ పార్టీల నాయకులు కందుకంల రాములు గౌడ్, కె శ్రీశైలం, ఈసరి సత్యనారాయణ, మెడ్సు రాఘవేందర్, కె కృష్ణయ్య, ఈ బుచ్చయ్య గౌడ్, రాఘవేందర్ గౌడ్, చంద్రయ్య, సి కృష్ణయ్య, రాములు, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతాపూర్లో...

మండల పరిధిలోని పర్వతాపూర్లో సోమవారం మల్లిఖార్జున స్వామి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి స్వామి వారి దేవాలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఉరేగింపులో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. యువకులు ఊరేగింపులో నృత్యాలు చేశారు. స్వామి వారికి భోనం నుంచి నైవేధ్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బి మంజుల మల్లేష్ గౌడ్, గ్రామస్థులు ఎం బలవంత్రెడ్డి, దర్గా రాంచంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, బోయ అశోక్, దర్గా వెంకటేశ్, జనార్ధన్ గౌడ్, రవి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు...

### తెలంగాణలో తొలి బహుజన రాజ్యాధికారానికి పోరాటం చేసిన యోధుడు సర్వాయి పాపన్న: బిఆర్ఎస్ నాయకుడు అంజయ్య గౌడ్









మొయినాబాద్ నేచర్ న్యూస్( ఆగస్టు 18 )తెలంగాణ రాష్ట్రంలో సామాన్య కుటుంబంలో జన్మించి ఆధిపత్య కులాలపై అధికారాన్ని బానిసత్వాన్ని ధిక్కరించి 17వ శతాబ్దంలో బహుజన రాజాధికారానికై పోరాటం చేసిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని టిఆర్ఎస్ నాయకులు మొయినాబాద్ మండల గౌడ సంఘు అధ్యక్షుడు నక్కలపల్లి అంజయ్య గౌడ్ అన్నారు సోమవారం మొయినాబాద్ మున్సిపాలిటీ కూడలిలో సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు బసాపురం అంజయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు బహుజన రాజ్యాధికారం రావాలని 17 శతాబ్దంలోని ఆధిపత్య కులాలను దిక్కరించి అణగారిన వర్గాలకు రాజ్యాధికారం రావాలని పోరాటం చేసిన వీరుడు యోధుడు సర్వాయి పాపన్న అన్నారు సర్వాయి పాపన్న ఆలోచనలను ఆచరిస్తూ బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారం రాజ్యాధికారం కోసం పోరాడాలని బహుజనులు రాజ్యాధికారం చేపట్టినప్పుడే సర్వాయి పాపన్న ఆశయాలు సాధించిన వారమైతామని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నేరెట్లా మల్లేష్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు సిద్ధాంతి నరసింహ గౌడ్ మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మండల యూత్ అధ్యక్షుడు విజయ్ గౌడ్ మండల యూత్ ఉపాధ్యక్షుడు యాదయ్య గౌడ్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి బిఆర్ఎస్ నాయకుడు అడ్వకేట్ సుధాకర్ గౌడ్ హరి శంకర్ గౌడ్ రాజు గౌడ్ సుధాకర్ గౌడ్, దర్శన్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ అశోక్ గౌడ్ మల్లేష్ గౌడ్ రాజేష్ గౌడ్

# చౌదరి గూడెంలో ఘనంగా శ్రావణ వేడుకలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:18): చౌదరి గూడెం లో ఘనంగా జరిగి న శ్రావణ మాసం చివరి సోమవారం ను పురస్కరించుకొని స్థానిక నీలకంఠ స్వామి ఆలయం లో ఉదయం ఆర్యా సమాజ ము ప్రతినిధుల ఆధ్వర్యంలో మరియూ పూజ్యులు కొల్లూరు శ్రీ చింతలపురి చిన్నయ్య స్వామి, మఠం పిటా ధిపతి నందీశ్వర స్వామి వార్ల ఆధ్వర్యంలో రుద్రాబి సేకం చేశారు. అనంతరం పరమ శివునికి గ్రామ పుర వీధుల్లో పల్లకి సేవ, అనంతరం గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జంద్రా సంఘ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పీఠాధితులు నందీశ్వర స్వామి మాట్లాడుతూ శ్రావణ మాసం యొక్క విశిష్టత గురించి బాక్తులకు వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జాన్ ద్రా కుల పెద్దలు పోగుల బాల్ రాజు, విభూతి జనయ్య, పూ రా చిన్నయ్య, బోల్ల శంకరయ్య, మచ్చ సుధాకర్ రావు, బొడం పాటి బస్వరజ్ గౌడ్, గంగా బస్వ రాజు, జాంద్రా మహిళలు, కులస్తులు, గ్రామ ప్రజలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చౌదరి గూడెంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(ఆగస్టు:18): మండల కేంద్రము లోని చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యు వజన సాంఘ అధ్యక్షులు మిద్దెల రామ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ నాటి పాలకుల అరాచకాల ను అంతమొందించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన అన్నారు. మన తెలంగాణ బహుజన ఆత్మగౌరవా నికి, దిరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన కొనియాడారు. కులమతాల వివక్ష లేకుండా అన్ని కులాలవా రీ కి రాజ్యాధికారం లో భాగస్వామ్యం కావాలనే పట్టుదల తో, స్ఫూర్తితో ఆయన పొరదినదని ఆయన తెలిపారు.%అ%. ఈ కార్యక్రమంలో బి. రాఘ వెందర్ గౌడ్, నవీన్ గౌడ్, అనంతం గౌడ్, రాజేందర్ గౌడ్, వెంకటయ్య గౌడ్, నర్సింలు గౌడ్, రాజేష్ గౌడ్, శత్యాయ్యా గౌడ్, వెంకటయ్య గౌడ్, నర్సింహ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వినోద్ గౌడ్ , పెంటయ్య గౌడ్ రజనీ కాంత్ గౌడ్, కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రతి సమస్యలకు...శాశ్వత పరిష్కారం ఉంటుంది

★26వ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన.. రాఘవేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 18): పలు కాలనీలో ఏఐసీసీ కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి పర్యటించి, కాలనీల లో ఉన్నటువంటి ఏసమ స్యలనైనా అతి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మహేశ్వర నియోజకవర్గంలోనిబడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్లో న్యూ తిరుమల నగర్ కాలనీలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలో ఉన్న అటువంటి డ్రైనేజీ సమస్యలు రోడ్ల సమస్యలను పరిశీలించి అతి తొందరలోనే వాటికి పరిష్కారం చూపుతామని కాలనీవాసులకి హామీ ఇచ్చి, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రోడ్లు గానీ డ్రైనేజీలు గాని తీవ్ర సమస్యలు ఎదురయ్యాయి కాలనీవాసులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో కచ్చితంగా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతా అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ తిరుమల నగర్ కాలనీ ప్రెసిడెంట్ రఘువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కృష్ణకుమార్, వెంకట్ రెడ్డి, ముత్యం రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**– మండల నాయీబ్రాహ్మణసంఘం అధ్యక్షులు జె. చంద్రశేఖర్ నాయి**



నందిగామ, మేజర్న్యూస్ (ఆగస్టు 18): నాయిబ్రాహ్మణుల సంక్షేమానికి తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటుచేయాలని మండల నాయీబ్రాహ్మణసంఘం అధ్యక్షులు జె. చంద్రశేఖర్ నాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి, బుట్టలేని నాయి బ్రాహ్మణులు కేవలం కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన, పాలకులు ఎందరు మారినా వెనుకబడిన నాయి బ్రాహ్మణులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో వెనకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించడం కొరకు సి.ఎం రేవంత్ రెడ్డి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ లో ఏర్పాటు చేయబోయే నామినేటెడ్ పదవుల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నాయి బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందనే భరోసా, విశ్వాసంతో ఉన్నామని, నాయిబ్రాహ్మణులకు సముచిత స్థానం దక్కేలా, ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటుచేసేలా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని మండల నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ కోరారు.

### మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాలి : మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 18) : మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించి మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటికి మొక్కల పంపిణి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలుష్యాన్ని నివారించేందుకు ఇంటికొక్కరి చొప్పున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 6, 12 వ వార్డులలో మొక్కలు పంపిణి చేశామని నేటి వరకు పట్టణంలోని అన్నీ వార్డుల లో మొక్కల పంపిణి కార్యక్రమం పూర్తి చేసినట్లు వివరించారు అదేవిధంగా మొక్కలు అందని వారు ఎవరైనా ఉంటే ఆయా వార్డ్ ఆఫీసర్ ని సంప్రదించి మొక్కలు తీసుకోవాలని సూచించారు.

## బాలాపూర్ గణేషుడి దర్శనానికి కె ఎల్ ఆర్ కు ఆహ్వానం

★ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించాలని కోరిన ఉత్సవ కమిటీ

★వీ ఐ పీ, సామ్యాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్న కిచ్చెన్న






బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 18):బాలాపూర్ గణేషుడి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు తోపాటు పలువురు సభ్యులు కోరారు. ఉత్సవ సమితి వారు మాట్లాడుతూ... బాలాపూర్ లో అంగరంగ వైభవంగా ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 5 వరకు విఘ్నేశ్వరుడికి విశేష పూజలు అందిస్తామని అతిథులకు తెలిపారు.స్వామి వారి దర్శనార్థం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకటి శ్రీహరి సహా ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించాలని లక్ష్మారెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి కోరారు.సెప్టెంబర్ 5న ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లంబోదరుడి లడ్డూ వేలం పాట అశేష జనవాహిని మధ్య జరగనుందని, బాలాపూర్ కాంగ్రెస్ నేతలు ఏల్మేటి అమరేందర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, శ్రీధర్ సహా పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీఐపీలు, సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సరస్వతిని కేఎల్ఆర్ కోరారు. స్వచ్ఛందంగా బాలాపూర్ బొజ్జగణపయ్యకు సేవలు అందించాలని కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్న సూచించారు.